ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
మంగళవారం 12, సెప్టెంబర్ 2023 16 పేజీలు



## మున్నేరు వరద బాధిత కుటుంబాలకు చెక్కులను అందజేసిన మంత్రి పువ్వాడ


16వ పేజీలో...



# అయోమయంలో.. అన్నదాత

బకాయి వడ్డీలు చెల్లిస్తేనే మాఫీ నిధుల చెల్లింపులు

సమగ్ర సమాచారం లేదని చేతులెత్తేస్తున్న బ్యాంకర్లు





### మాఫీ నిధులను దారి మళ్ళిస్తున్న బ్యాంకులు

ప్రభాతవార్త, ఖమ్మం అగ్రికల్చర్

ప్రభుత్వం వ్యవసాయ రైతాంగానికి ఉపశమనం కల్పించాలనే బృహత్కర లక్ష్యంతో రుణమాఫీకి పచ్చజెండా ఊపింది. కాగా బ్యాంకర్లు మాత్రం వాత పెట్టి వెన్న పూస్తున్నారు. దశాబ్ద కాలం నాటి వడ్డీ బకాయిలు చెల్లిస్తేనే మాఫీ నిధులు జమ చేస్తామని నిర్మొహమాటంగా తేల్చి చెప్తున్నారు. ఉదాహరణకు ఒక రైతు డిసెంబర్ 11, 2018లోపు లక్షలోపు పంట రుణం పొంది మాఫీ జాబితాలో అర్హత పొందారు. ఇది ఇలా ఉంటే ప్రభుత్వ రుణమాఫీ చేస్తుందని ఆశతో తీసుకున్న రుణాలను సదరు రైతు చల్లించకపోవడంతో తీసుకున్న రుణానికి డబుల్ వడ్డీ కావడంతో బ్యాంకర్లు బకాయి వడ్డీలు చెల్లిస్తేనే రుణమాఫీ వచ్చిన నిధులు చెల్లిస్తామని మొండికేస్తుండడంతో వ్యవసాయ రైతాంగం

2వ పేజీలో...



# అక్టోబర్‌లో గుర్తింపు సంఘం ఎన్నికలు

### షెడ్యూల్‌ను విడుదల చేసిన యాజమాన్యం

కొత్తగూడెం, సెప్టెంబర్ 11 – ప్రభాతవార్త:

సింగరేణి సంస్థలో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలను అక్టోబర్ నెలలో నిర్వహించేందుకు యాజమాన్యం అంగీకరించింది. సోమవారం హైదరాబాద్‌లో డిప్యూటీ సీఎల్సీ కార్యాలయంలో సింగరేణి ఎన్నికలపై జరిగిన చర్చల్లో పలు అంశాలపై చర్చించారు. ఈ నెల 21వ తేదీన యాజమాన్యం కార్మికులకు బకాయి ఉన్న 23 నెలల ఏరియర్స్‌ను చెల్లించనున్నందున, 22వ తేదీన మరలా సమావేశం నిర్వహించి ఎన్నికల షెడ్యూల్ విడుదల చేయడానికి రెండు సంఘాలు తప్ప యాజమాన్యం డిప్యూటీ సీఎల్సీ అన్ని యూనియన్లు ఒప్పుకోవడం జరిగింది. అక్టోబర్ 28న ఎన్నికలు నిర్వహించడానికి

2వ పేజీలో...

2లో...



# ఎడముఖం.. పెడ ముఖం

ఒకే వేదికపై భట్టి, పొంగులేటి ఉన్నా బయటపడిన వర్గ విభేదాలు

నువ్వా... నేనా... అన్నట్లుగా కార్యక్రమాలు ఏర్పాటు చేసిన భట్టి, పొంగులేటి వర్గీయులు

నేతలు ఒకటైనా.. కార్యకర్తల్లో సమన్వయ లోపం

### ముదిగొండ కాంగ్రెస్‌లో బయటపడ్డ వర్గ విభేదాలు

ముదిగొండ, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త :

ముదిగొండ మండలంలోని వెంకటాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్‌లో చేరికల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మధిర నియోజకవర్గ శాసన సభ్యులు సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోమవారం ముదిగొండ వస్తుండగా

2వ పేజీలో...


# డెంగ్యూతో.. యువకుడు మృతి



అమృత ఆస్పత్రిపై దాడి చేసిన బంధువులు, కుటుంబ సభ్యులు

ఆస్పత్రి ఫర్నీచర్ ధ్వంసం

పరస్పర ఫిర్యాదుతో ఇరువురిపై కేసు నమోదు



కొత్తగూడెం క్రైం, సెప్టెంబర్ 11 - ప్రభాతవార్త : కొత్తగూడెంలో డెంగ్యూతో యువకుతు మృతి చెందిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఇందుకు సంబంధించిన వివరాలు మృతుడి కుటుంబ సభ్యులు, త్రీటౌన్ పోలీసుల కథనం ప్రకారం ఇలా ఉన్నాయి... చుంచుపల్లి మండలం రాంనగర్‌కు చెందిన మందా రాకేష్ (25), తండ్రి మందా వెంకటేశ్వర్లు ఈ నెల 7వ తేదీ నుంచి డెంగ్యూ జ్వరంతో బాధపడుతున్నారు. ఈ క్రమంలో ఇరువురు కూడా గణేష్ టెంపుల్ ఏరియాలోని అమృత ప్రైవేట్ ఆస్పత్రిలో చేరి వైద్య చికిత్సలు పొందుతున్నారు. ఈ నేపథ్యంలో 10వ తేదీ ఆదివారం మధ్యాహ్నం రాకేష్‌కు బాగా కడుపునొప్పి వచ్చిందని బయట స్కానింగ్ సెంటర్‌కు

## అయోమయంలో అన్నదాత

**(మొదటి పేజీ తరువాయి..)**

తీవ్ర గందరగోళానికి గురవుతున్నారు. ప్రభుత్వం ఇటీవల మాఫీ చేసిన రుణమాఫీ నిధులను బకాయి వడ్డీల చెల్లింపులకు రైతుల ప్రమేయం లేకుండానే బ్యాంకులు దారి మళ్లింపులు చేస్తున్నారు. ఇదేమిటని కొంతమంది రైతులు ప్రశ్నిస్తే బకాయి వడ్డీలను పూర్తిగా చెల్లిస్తే తిరిగి మాఫీ నిధులను మీ ఖాతాల్లో జమ చేస్తామని నిర్మొహమాటంగా తేల్చి చెపుతుండటంతో వ్యవసాయ రైతాంగం దిక్కుతోచని స్థితిలోనుడిగుండంలో కొట్టుమిట్టాడుతున్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రుణమాఫీ పథకం బ్యాంకర్ల తప్పిదాలతో అనేక గందర గోళ పరిస్థితులు చోటు చేసుకుంటున్నాయి. వాస్తవంగా రుణమాఫీ నిధులను సెప్టెంబర్ రెండో వారంలోపు రైతుల ఖాతాలో జమ చేయాలని స్పష్టమైన ఆదేశాలను జారీ చేసింది. ఇది ఇలా ఉంటే ఏ రైతు డిసెంబర్ 11, 2018లోపు రుణమాఫీ కింద అర్హత సాధించారో స్పష్టమైన జాబితాలు తయారు చేయాలని పలుమార్లు రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమితి క్షేత్రస్థాయిలోని బ్యాంకుల సిబ్బందికి మార్గదర్శకాలను జారీ చేసిన విషయం పాఠకులకు విధితమే. బ్యాంకుల్లో చేసిన తప్పిదాలతో అనేక మంది రైతుల రుణమాఫీ నిధులు తిరిగి వెళుతున్నాయే తప్ప రైతుల ఖాతాల్లో జమకు నోచుకోక అనేక మంది రైతులు రుణమాఫీ నిధుల కోసం బ్యాంకుల చుట్టూ చెప్పులరిగేలా తిరిగుతున్న పట్టించుకొని నాధుడే కరువయ్యారని పలువురు లబ్దిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రుణమాఫీకి ఎంతమంది అర్హత సాధించారో, సదరు రైతుల వివరాలు, ఖాతాల వివరాలను, ఆధార్ కార్డు వివరాలను నివేదించాలని ఆదేశాలు జారీ చేసిన తప్పుడు గణాంకలతో కూడిన వివరాలను పంపడంతో పాటు రైతుల వివరాలను సైతం పూర్తిగా సేకరించి పంపకుండా చేతులు దులుపుకున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. దీనికి తోడు రైతుల రుణమాఫీ జాబితాలు పంపే సమయంలో బ్యాంకు ఖాతాలు ఒక రకంగా మాఫీ నిధులు జమ అయ్యే సందర్భంలో మరో ఖాతాలు ఉండడంతో మాఫీ నిధులు జమకు నోచుకోక అనేక మంది రైతులవి తిరిగి వెళ్ళిపోతున్నాయి. గత 25 రోజులుగా వ్యవసాయ రైతాంగం తీసుకున్న రుణమాఫీ నిధులను బ్యాంకు ఖాతాలో జమ చేసే ప్రక్రియకు ప్రభుత్వం పచ్చ జెండా ఊపింది. గత నాలుగేళ్లుగా రుణమాఫీ నిధుల కోసం నిరీక్షణ చేసిన అన్నదాతల ఆశలు ఎట్టకేలకు ప్రభుత్వ నిర్ణయంతో చిగురించినట్లు అయింది. ఆశయం ఎంతో మంచిది అయినప్పటికీ అధికారుల ఆలసత్వంతో రుణమాఫీ పథకం అమలు చేయడంలో తీవ్ర గందరగోళ వాతావరణమునకు దారి తీస్తుంది. రైతులను అడిగే సందేహాలకు నివృత్తి చేయాల్సిన లీడ్ బ్యాంకు అధికారులు సైతం తమ వద్ద స్పష్టత లేదని చేతులెత్తేస్తున్నారు.

కొందరు రైతులు లోన్ బకాయి ఉండొద్దనే ఉద్దేశంతో డబ్బులు పూర్తిగా కట్టేశారు. ఇలా డబ్బులు కట్టినప్పుడు ఆ లోన్ అకౌంట్ క్లోజ్ చేయాల్సి ఉంటుంది. ఇలా ఉండగా మీ అకౌంట్‌లో రుణమాఫీ డబ్బులు జమ చేశాం అని మెసేజ్ వచ్చింది. దీంతో ఆశగా వెళ్లి బ్యాంకు మేనేజర్‌ను అడిగితే లోన్ అకౌంట్ క్లోజ్ ఉందని, ఫలితంగా వచ్చిన డబ్బులు తిరిగి పోయాయని, వెల్లడిస్తుండడంతో అనేకమంది రైతులు నెత్తి నోరు బాదుకుంటున్నారు. కొన్ని బ్యాంకులు రెన్యూవల్ క్రాఫ్ లోన్ అకౌంట్లను మార్చడం, లోన్ రికవరీ కోసం రైతుల వెంటపడి పైసలు కట్టించుకున్న బ్యాంకులు. మళ్లీ లోన్ ఇచ్చేటప్పుడు పాత అకౌంట్ క్లోజ్ చేసి, కొత్త అకౌంట్ మీద లోన్ ఇవ్వడం, కొంతమంది రైతుల అకౌంట్లు ఇన్ యాక్టివ్ కావడంతో ఈ సమస్య ప్రధానంగా తలెత్తింది. దీంతో డబ్బులు జమకాక రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రతి ఏటా రెన్యూవల్ చేసుకుంటే ఎన్నేండ్లయినా అకౌంట్‌లు యాక్టివ్‌గా ఉంటాయి. ప్రభుత్వం రుణమాఫీ చేస్తుందనే భరోసాతో చాలా మంది రైతులు రెన్యూవల్ చేసుకునేందుకు ముందుకురాలేదు. ఫలితంగా ఇలాంటి అకౌంట్లన్నీ ఇన్ యాక్టివ్ అయ్యాయి. అలాగే కొన్ని బ్యాంకులు ప్రతి మూడేండ్లకు, కొన్ని ప్రతి ఐదేండ్లకు రెన్యూవల్‌లో చేసిన క్రాఫ్లోన్ అకౌంట్లను మారుస్తున్నాయి. రెన్యూవల్ చేసుకునేందుకు వచ్చినా పాత లోన్ అకౌంట్‌ను తప్పనిసరిగా క్లోజ్ చేసుకుని, కొత్త అకౌంట్ ద్వారాలోను తిసుకోవాల్సి వచ్చింది. ఇలా కూడా చాలా మంది అకౌంట్లు క్లోజ్ అయ్యాయి. దీనికి తోడు రైతుబంధు తరహాలో రుణమాఫీ నిధులను రైతుల ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందని, స్వాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించినప్పటికీ క్షేత్రస్థాయిలో మాత్రం అందుకు భిన్నంగా బ్యాంకర్లు రైతుల ఖాతాల్లో నిధులు జమ చేస్తుండడంతో తీవ్ర గందరగోళానికి దారితీస్తుంది. వాస్తవంగా ప్రభుత్వం తొలి విడత మాఫీ చేసిన 25 వేల లోపు రుణాలు పొందిన అనేక మంది రైతుల నిధులు అందక నాలుగేళ్లుగా నిరీక్షణ చేసిన నేటికి ప్రభుత్వం మాఫీ చేసిన రుణాల జాబితాల్లో కూడా పేర్లు గల్లంత కావడంతో లబోదిమంటున్నారు. ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ నిధులను జమ చేసే సందర్భంలో సదర్ ఖాతాల్లో క్లోజ్ చేసి ఉండడంతో సంబంధిత రైతులకు రుణమాఫీ నిధులు ఫలానా లోన్ అకౌంట్‌కు జమ చేయడం జరిగిందని, మొబైల్ నెంబర్లకు సంక్షిప్త సమాచారం ప్రభుత్వం నుంచి వెళ్లినప్పటికీ బాధిత రైతుల ఖాతాల్లో జమ నోచుకోవడంతో బ్యాంకర్ల నిలదీస్తే సరి అయిన సమాధానం చెప్పలేక నీళ్లు నములుతున్నారు.

## అక్టోబర్‌లో గుర్తింపు సంఘం ఎన్నికలు

**(మొదటి పేజీ తరువాయి..)**

అంగీకరించినట్లు తెలుస్తోంది. ఈ మేరకు ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేశారు. వచ్చేనెల 7వ తేదీన నామినేషన్ల స్వీకరణ, 9వ తేదీన పూర్తి, 10వ తేదీన గుర్తులు కేటాయింపు, 27 లేదా 28వ తేదీన ఎన్నికలు నిర్వహించనున్నారు.

## డెంగ్యూతో యువకుడు మృతి

**(మొదటి పేజీ తరువాయి..)**

వెళ్లి స్కానింగ్ తీసుకొని తిరిగి ఆస్పత్రికి వస్తున్న నేపధ్యంలో అపస్మారకస్థితిలోకి రాకేష్ వెళ్లాడు. అనంతరం ఆస్పత్రి వైద్యులు బాబురావు పేషంట్ రాకేష్‌కు చికిత్స ను అందించి బీపీ డౌన్ అవుతుందని, సీపీఆర్‌కూడా చేశారు. రాకేష్‌కు ప్లేట్‌లెట్స్ తగ్గి హార్ట్‌స్ట్రోక్ వచ్చి చనిపోయాడని డాక్టర్లు నిర్ధారించారు. గటనపై సమాచారం అందుకున్న రాకేష్ కుటుంబ సభ్యులు ఆస్పత్రి వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే రాకేష్ మృతి చెందాడని, సరైన వైద్యం అందించి ఉంటే బతికి ఉండేవాడని ఆస్పత్రిలో ఆందోళన చేశారు. ఆస్పత్రి సామాగ్రి, వస్తువులను ధ్వంసం చేశారు. ఈ సంఘటనపై ఆస్పత్రి వైద్యుల నిర్లక్ష్యంపై త్రీ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. రాకేష్ కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేయగా, ఆస్పత్రిలో సామాగ్రిని ధ్వంసం చేశారని తగిన న్యాయం చేయాలని కోరుతూ వైద్యులు బాబురావు ఫిర్యాదు చేశారు. ఇరువర్గాలపై త్రీటౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అయితే మంగళవారం రాకేష్ మృతదేహానికి ప్రభుత్వ ఆస్పత్రిలో పోస్టుమార్టం జరగనుంది.

## కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయండి

సుజాతనగర్, సెప్టెంబర్ 11 – ప్రభాతవార్త:



ఈ నెల 16వ తేదీన కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయాలని గొర్రెలు, మేకల పెంపకం దారుల సంఘం రాష్ట్ర గౌరవ సలహాదారు కాసాని ఐలయ్య పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలోని విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ... గొల్ల కురుమలకు ఎటువంటి షరతులు విధించకుండా నగదు బదిలీ పథకం అమలు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న బీసీలకు కూడా గొర్రెలు బదులు నగదు బదిలీ పథకం అమలు చేయాలని కోరారు. ఈ సమావేశంలో బచ్చలకూర శ్రీను, మల్లెపోయిన లింగయ్య, కాట్రాల తిరుపతిరావు, వీర్ల ముత్తయ్య, లిక్కి నాగరాజు, కొంపెల్లి ఐలయ్య పాల్గొన్నారు.

## ఎడముఖం... పెడ ముఖం..

**(మొదటి పేజీ తరువాయి..)**

ఇరు వర్గాల నాయకులు వర్గ పోరు బయటపడింది. మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వర్గం మండల కార్యాలయం నుంచి డీజేను ఏర్పాటు చేయగా భట్టి వర్గం మరోక డీజేను ఏర్పాటు చేసి ఇరువర్గాల కార్యకర్తలు వేరువేరుగా స్వాగతం పలికారు. ఒకే వేదికపై నేతల ఉండగా ఇరువర్గాల కార్యకర్తలు చేరారు.. కాంగ్రెస్ కండువా కప్పుకుంది పొంగులేటి శ్రీనివాసరెడ్డి వర్గీయులేనని ఈ విషయం మండలంలో చర్చనీయాశంగా మారింది. ఇది ఇలా ఉండగా సభాప్రాంగణంలో భట్టి విక్రమార్క మాట్లాడుతూ.... పార్టీలో చేరిన కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ సాధరంగా ఆహ్వానిస్తుందని అన్నారు. జిల్లాలో జరుగుతున్న రాజకీయ పరిణామాలు అన్నీ మండల ప్రజలకు తెలుసని ఇది ఒక ఖమ్మం జిల్లాకే కాదు.. రాష్ట్రం మొత్తం ఆదిలాబాద్ నుండి ఖమ్మం వరకు రాజకీయ పునరేకరణ జరుగుతుందని పదేళ్ళ తెరాస పాలనాలతో విసిగి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని ప్రజలు కోరుతున్నారని కాంగ్రెస్ ఇచ్చిన హామీలుఅన్ని అధికారంలోకి రాగానే కచ్చితంగా అమలు చేస్తామని అన్నారు. తెరాస నాయకులు ఖమ్మం జిల్లాలో 10అసెంబ్లీ స్థానాలు గెలుస్తామని అనటం హాస్యాస్పందంగా ఉందని అసలు మీరు పుట్టిన దగ్గర నుండి ఖమ్మం జిల్లాలో 10కి 10 స్థానాలు ఎప్పుడు గెలవలేదని ఆ గెలిచిన ఒక్క సీటు కూడా కాంగ్రెస్ వలసలతో గెలిచారని 2014లో గెలిచిన జలగం వెంకట్రావు 2018లో పువ్వాడ అజయ్ కూడా కాంగ్రెస్ వలసలతోనే గెలిచారని పొంగులేటి ఎంపీగా గెలిచింది కూడా కాంగ్రెస్ కార్యకర్తలు వైఎస్ఆర్ అభిమానుల వలన గెలిచారని పొంగులేటి శ్రీనివాసరెడ్డి వలన తెరాస లాభ పడింది. కానీ పొంగులేటికి తెరాస వలన లాభం జరగలేదని వచ్చే ఎన్నికలలో ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి 10కి 10 అసెంబ్లీ స్థానాలు గెలుస్తామని అన్నారు. ఈ రాష్ట్ర ప్రజలకు ఏం చేయాలో కాంగ్రెస్‌కి పూర్తి అవగాహన ఉందని నాడు సాయుధ పోరాటం చేసిన దానిలో గాని నేల కోసం భూమికోసం భుక్తి కోసం పోరాటం చేసిన వారిలో ఖమ్మం జిల్లా వారు ఉన్నారని నాడు కాంగ్రెస్ ప్రభుత్వంలో అందరికీ ఇండ్లు ఇచ్చాం. రేషన్ కార్డులు ఇచ్చాం అందరికి పింఛన్‌లు ఇచ్చాం. కేసీఆర్ రాకముందే అందరికీ రేషన్ బియ్యం సరుకులతో సహా ఇచ్చాం అన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇల్లు లేవు. దళితులకు ఇస్తానన్న 3ఎకరాల భూమి లేదు. ఇవన్నీ తెలంగాణ ప్రజలు దృష్టిలో ఉంచుకోవాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ప్రతి ఒక్కరికి ఇల్లు కట్టుకోవడానికి ఇళ్ళ స్థలం ఇల్లు కట్టుకోవడానికి రూ. 5లక్షలు ఇస్తామని ఎస్సీ, ఎస్టీలకు రూ. 6లక్షలు ఇస్తామన్నారు. తెరాస పాలనలో ప్రజలు అనేక కష్టాలు పడుతున్నారని అది నా పాదయాత్రలో ప్రజలు ప్రత్యేకంగా నా దృష్టికి వచ్చి నా సమస్యలు చాలా ఉన్నాయని ఈ సమస్యలన్నీ పరిష్కరించాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం రావాలని భట్టి విక్రమార్క అన్నారు. ఈ కార్యక్రమంలో ఇరువర్గాల మండల అధ్యక్షులు , కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## టెట్ నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

ఈనెల 15(శుక్రవారం) నాడు జరిగే టీచర్ ఎలిజిబిలిటి టెస్ట్ (టెట్) నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా వ్యాప్తంగా పది సెంటర్లు ఏర్పాటు చేసినట్లు, 110మంది ఇన్విజిలేటర్లు, హాల్ సూపరింటెండెంట్‌లు 30మంది, చీఫ్ సూపరింటెండెంట్‌గా 11మంది జిల్లా అధికారులు, 11మంది డిపార్ట్‌మెంట్ అధికారులు, రూట్ ఆఫీసర్లుగా ఇద్దరు, ఫ్లయింగ్‌స్క్వాడ్ ఒకరిని నియమించినట్లు తెలిపారు. 15వ తేదీ ఉదయం 9.30గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు జరిగే పరీక్షలకు 2258మంది హాజరవుతారని, మధ్యాహ్నం 2.30గంటల నుంచి 5గంటల వరకు జరిగే ఈ పరీక్షలకు 2085మందితో మొత్తం జిల్లా వ్యాప్తంగా 4343 మంది హాజరవుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. టెట్ పరీక్షలకు సంబంధించి ఎలాంటి సాంకేతిక సమస్యలు తలెత్తిన సందేహాల నివృత్తికోసం జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో ప్రత్యేక హెల్ప్‌డెస్క్ సెంటర్ 63040 62768 ఏర్పాటు చేయడం జరిగిందని, ఏదైనా సమస్యలు, సందేహాలు ఉంటే ఈ నెంబర్‌కు కాల్‌చేయాలని ఆయన సూచించారు. పరీక్షలు జరుగు ప్రదేశాలలో ప్రభుత్వ నిబంధనల మేరకు ఆంక్షలు విధించి విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.

## జిల్లాస్థాయి అవార్డులను వరించిన రాంపూర్,రుద్రగూడెం,కన్నారావుపేట గ్రామాలు



నల్లబెల్లి, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త

జిల్లా స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీణ్ స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ 2023 సంవత్సరం జిల్లాస్థాయి అవార్డును మండలంలోని రాంపూర్, రుద్రగూడెం, కన్నారావుపేట గ్రామాలు వరించాయి. ఈ మేరకు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చేతుల మీదుగా రాంపూర్ సర్పంచ్ చింతపట్ల సోమేశ్వరరావు, రుద్రగూడెం సర్పంచ్ మల్లాడి కవిత విజేందర్ రెడ్డి, కన్నారావుపేట సర్పంచ్ నిర్మల రవీందర్ రెడ్డిలు అవార్డులను అందుకున్నారు.ఈ అవార్డుకి ఎంపికైన గ్రామాలను రాష్ట్రస్థాయిలో ఎంపిక కోసం పంపించడం జరిగిందని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య పేర్కొన్నారు.అనంతరం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాంఖడే,జిల్లా పంచాయతీ అధికారి కల్పన, డివిజనల్ పంచాయతీ అధికారి వెంకటేశ్వర్లు చేతుల మీదుగా ఆయా సర్పంచ్‌లకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.తమ గ్రామాలు అవార్డుకు ఎంపిక కావడంపై సర్పంచులు స్థానిక పంచాయతీ కార్యదర్శులు హర్షం వ్యక్తం చేశారు.ఇదేవిధంగా గ్రామాలను మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తామని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయ్‌కుమార్, మండల పంచాయతీ అధికారి కూచన ప్రకాష్, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు అరెస్టుకు నిరసనగా రాస్తారోకో



**దమ్మపేట, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ నాయకులు చంద్రబోబు నాయుడి అక్రమ అరెస్టు చేసి రిమాండ్‌కు పంపిన నేపథ్యంలో మండల పరిధిలోని మందలపల్లి ప్రధాన రహదారిపై టిడిపి, జనసేన పార్టీల ఆధ్వర్యంలో సోమవారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎపి ముఖ్యమంత్రి జగన్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఆందోళన జరిపారు. నారా చంద్రబాబు నాయుడు అరెస్ట్ అప్రజాస్వామికమని అన్నారు. కక్ష సాదింపు చర్యల్లో భాగంగానే బాబును అరెస్టు చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన నియోజకవర్గ నాయకులు కాట్రం స్వామిదొర, యార్లగడ్డ శ్రీనివాసరావు, టిడిపి, జనసేన మండల అధ్యక్షులు ఎండి వలీపాషా, ఎస్‌కె రహీం, గడ్డిపాటి సత్యం, ఎర్రప్ప, సూర్యారావు, అప్పారావు, వీరాస్వామి, జోగారావు, ధర్మారావు, రంజిత్, నాగు తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లిలో కథం తొక్కిన అంగన్‌వాడీ టీచర్స్, ఆయాలు

### మూతబడిన అంగన్‌వాడీ కేంద్రాలు



**సత్తుపల్లి, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:** అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలకు ప్రభుత్వం ఉద్యోగ భద్రత కల్పించాలని, టీచర్లకు రూ 26 వేల వేతనం ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, రిటైర్డుమెంట్‌లో టీచర్లకు రూ. 10 లక్షలు, ఆయాలకు రూ 5 లక్షల చొప్పున తదితర సమస్యలు పరిష్కరించాలని సత్తుపల్లి, వేంసూరు మండలాలకు చెందిన టీచర్లు, హెల్పర్లు సోమవారం సత్తుపల్లిలో ఏఐటియుసీ , సీఐటియుసి కార్మిక సంఘాలు రాష్ట్ర వ్యాప్తంగా ఇచ్చిన నిరవధిక సమ్మె పిలుపులో భాగంగా మొదటి రోజు వివజయవంతమైంది. పై మండలాలకు చెందిన అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు పెద్ద సంఖ్యలో హాజరై బాలాజీ సెంటర్, సుభాష్ చంద్రబోష్ రింగ్ సెంటర్, బీఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు నినాదాలు చేస్తూ వందలాది మంది భారీ ప్రదర్శన చేశారు. అతి తక్కువ వేతనంతో పని చేస్తున్న మాకు ప్రభుత్వ పథకాల ప్రచారంలో మరియు వాటి అమలులో కీలక భూమిని పోషిస్తూ ఎన్నికల సంఘం విధుల్లో బీఎల్‌వో డ్యూటీలు సైతం సమాజ సేవ చేస్తున్న అంగన్‌వాడీల పట్ల ప్రభుత్వం తన మొండి వైఖరిని విడనాడాలని, సమ్మె చేస్తున్న సంఘాల కమిటీని వెంటనే పిలిచి సమస్యలు పరిష్కరించాలని లేదంటే రానున్న ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతామని సీఐటియుసీ, ఏఐటియుసీ నాయకులు సీహెచ్. విఠల్, ఎం. చంద్రశేఖర్, శ్రీనివాస్‌లు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమాలలో అంగన్‌వాడీ ప్రాజెక్టు అధ్యక్ష, కార్యదర్శులు పి. సుశీల, పి. ఉదయశ్రీ, సంఘ నేతలు ఎస్. దేవమ్మ, సకీన, నాగేంద్ర, విజయలక్ష్మీ, రామేశ్వరి, శాంత కుమారి, లక్ష్మీ, లలిత, కళావతి, రాజ్యలక్ష్మీ, హైమావతి , రత్నకుమారి తదితరులతో పాటు వందలాది మంది టీచర్లు, ఆయాలు ర్యాలీలో పాల్గొన్నారు.

## విజిలెన్స్ అండ్ క్వాలిటీ కంట్రోల్ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే





**సత్తుపల్లి, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:** సత్తుపల్లిలో విజిలెన్స్ అండ్ క్వాలిటీ కంట్రోల్ సబ్ డివిజన్ కార్యాలయాన్ని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సోమవారం ప్రారంభించారు. ప్రభుత్వం పరిపాలనా పర్యవేక్షణ సులభతరం కోసం ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఖమ్మంలో క్వాలిటీ కంట్రోల్ డివిజన్ ఆఫీస్‌ను, మరియు దీని పరిధిలో సత్తుపల్లి, మణుగూరులో విజిలెన్స్ అండ్ క్వాలిటీ సబ్ డివిజన్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. సబ్ డివిజన్ పరిధిలో ఇక డిఈ, ఇద్దరు జేఈలు చొప్పున కార్యాలయాల్లో అందుబాటులో ఉండి పనులు పర్యవేక్షణ చేసి వెంటనే బిల్లులు అయ్యే విధంగా ఈ శాఖ ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే సండ్ర అన్నారు. విజిలెన్స్ అంన్ క్వాలిటీ కంట్రోల్ డిఈగా నియమకమైన నవీన్ కుమార్‌ను ఎమ్మెల్యే సండ్ర అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఖమ్మం ఎస్ఇ. జివిఆర్ చంద్రమౌళి, డీఈలు నలినీ మోహన్, రాంబాబు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, ఆత్మ కమిటీ చైర్మన్ వనమా వాసు, ఎంపీపీ దొడ్డా హైమావతి శంకర్‌రావు, వేంసూరు ఎంపిపి పగుట్ల వెంకటేశ్వరరావు, పెనుబల్లి జెడ్పిటీసీ చెక్కిలాల మోహన్‌రావు, ఎండిఓ జయరామ్, డిఎల్‌పివో ప్రభాకర్, ఎంపివో కృష్ణ, అధికారులు, అనధికారులు పాల్గొన్నారు.

# రాజకీయ చాణుక్యుడు తుమ్మల:వీరయ్య

దమ్మపేటరూరల్,¬ ప్రభాతవార్త : అపర రాజకీయ చాణుక్యుడు, సుదీర్ఘ రాజకీయాలలో ఈసం అంతైనా అవినీతి మరకలు అంటని అపర రాజకీయ చాణుక్యుడు తుమ్మల నాగేశ్వరరావు జాతీయ కాంగ్రెస్ పార్టీలోకి రావాలని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పొదెం వీరయ్య ,తుమ్మలను సాధరంగా ఆహ్వానించారు. సోమవారం గండుగుల పల్లిలోని తుమ్మల నివాసంలో భద్రాద్రి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పొదెం వీరయ్య కలిశారు. ఇంటికి వచ్చిన అతిది వీరయ్య ను తుమ్మల ఆహ్వానించి శాలువాతో సత్కరించారు. శ్రీ సీతారామ చంద్రస్వామి వారి జ్ఞాపికలతో తుమ్మలను వీరయ్య సత్కరించారు. వీరయ్య మాట్లాడుతూ సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలను ఎంతగానో అన్ని రంగాలలో అభివృద్ధి చేసిన ఘనత తుమ్మల నాగేశ్వరరావు దే అన్నారు. పనిచేసే నాయకుడు, ప్రజా నాయకుడు తుమ్మలను ఏ పార్టీకూడా దూరం చేసుకోవాలని ఆలోచన చేయదన్నారు. కొందరు మూర్ఖులకు అధికార మధంతో కళ్ళు మూసుకుపోయాయన్నారు. ఇదికూడా కాంగ్రెస్‌కు మంచిదే అన్నారు. అందువల్లనే కాంగ్రెస్ కు తుమ్మల వంటి ఆణిముత్యం అందబో తుంద న్నారు. త్వరలోనే ప్రజా అభిమాన నాయకుడిని కాంగ్రెస్ పార్టీలో చూడబోతరనే ఆశాభావం వ్యక్తం చేశారు.

రాజకీయ జీవితాన్ని ఇచ్చిన అభిమానుల కోరిక మేరకే నిర్ణయం :...............

వ్యవసాయ పనుల్లో నిత్యం బిజీగా ఉండే నన్ను ప్రజలు, అభిమానులు ఆదరించడం వల్లనే రాజకీయ జీవితం మొదలు పెట్టానని, రాజకీయ జీవితాన్ని ఇచ్చిన ప్రజాభిమానుల కోరిక మేరకు త్వరలోనే తన నిర్ణయం ఉండబోతుందని మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఎందరో నాయకులు, మహానుభావులు ప్రజల చేతిలో మునిగిపోయారని, కొందరికి ఈ నిజం తెలిసే సరికి అంతా సర్దుకుపోతుందన్నారు. రాజకీయ పదవులు, అధికారాలు శాశ్వతం కాదని ఎన్నటికైనా ప్రజాభిమానమే శాశ్వతమని అన్నారు. దాదాపుగా గంటసేపు జరిగిన సమావేశంలో మండల కాంగ్రెస్ నాయకులు మాజీ శాసనసభ్యులు తాటి వెంకటేశ్వర్లు, ములకపల్లి జడ్పిటిసి సున్నం నాగమణి, అశ్వారావుపేట, చంద్రుగుండ, దమ్మపేట, తదితర మండలాల నాయకులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

### చోరీ కేసులో ముగ్గురి అరెస్టు



**కొత్తగూడెం క్రైం, సెప్టెంబర్ 11 - ప్రభాతవార్త:** చోరీ కేసులో ముగ్గురు చోరులను అరెస్టు చేసి సొమ్ము రికవరీ చేసినట్లు టూటౌన్ సీఐ రమేష్‌కుమార్ వెల్లడించారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ... కొత్తగూడెం టూటౌన్ పరిధిలోని 2 ఇంక్లైన్ పంచాయతీ పరిధిలో ఓ ఇంట్లో జరిగిన చోరీ సంఘటనలో ఇద్దరు మహిళలు, ఒక మగ మనిషిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి చోరీకి గురైన గృహోపకరణ వస్తువులు, టీవీ, రూ.46,300 డబ్బులు స్వాధీనం చేయడం జరిగింది. అరెస్టు అయిన వారిలో ఆడెపు క్రాంతి కుమార్, పాల స్పందన, బండి పోచమ్మ అలియాస్ సునీతలు ఉన్నారు.

### తహశీల్దార్ కార్యాలయ వద్ద ఆశా కార్యకర్తల ధర్నా



**అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త:** హైదరాబాద్ కమీషనర్ కార్యాలయం వద్ద దర్నాకు వెళ్తున్న ఆశా కార్యకర్తల అక్రమ అరెస్టులను ఖండిస్తూ సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద ఆశాలు ధర్నా నిర్వహించారు. సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ దర్నాలో నాయకులు పిట్టల అర్జున్ మాట్లాడుతూ ఆశా కార్యకర్తలక ఫిక్స్‌డ్ వేతనం రూ.18వేలు ఇవ్వాలని అన్నారు. ప్రభుత్వం ఆశాలపై విపరీతమైన పనిబారం పెంచిందని గతంలో ఇచ్చిన వాగ్దానాలు కూడా అమలు చేయలేదన్నార. ఆశా కార్యకర్తల అరెస్టులు అప్రజాస్వామ్యకమని అన్నారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని తహశీల్దార్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో భారతి, తిరుపతమ్మ, విష్ణు, సమత, నాగమణి, వాణి, బి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

### కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలి



**అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త:** అంగన్‌వాడీ కార్యకర్తలకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ ప్రభుత్వాన్ని కోరారు. దీర్ఘ కాలిక సమస్యల సాధనలో బాగంగా రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు అంగన్‌వాడీ కార్యకర్తలు సోమవారం స్థానిక రింగ్‌రోడ్ సెంటర్‌లో నిరవధిక సమ్మె చేపట్టారు. సమ్మె శిబిరం వద్ద అర్జున్ మాట్లాడుతూ ఐసిడిఎస్ ఏర్పడిన నాటి నుండి సేవలందిస్తున్న అంగన్‌వాడీ టీచర్‌లకు కనీస వేతనం గాని సౌకర్యాలు గాని కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం చెందాయని అన్నారు. వారికి కనీస వేతనం రూ.26వేలు కల్పించి పెన్షన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి చిరంజీవి, అంగన్‌వాడీ కార్యకర్తలు రాధ, రాజేశ్వరి, ఉష, వాణి, విజయ, లక్ష్మి, కృష్ణవేణి, ప్రవీణ, ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

# నేత్రనందపర్వంగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర



మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహావాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.




# ఓటరు నమోదు ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలి

**-మరణించిన వారి పేర్లను ఓటరు జాబితా నుండి తీసువేయండి**

**-టెలికాన్ఫరెన్స్‌లో ఎన్నికల అధికారులకు సూచించిన రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారులు**

భద్రాచలం ప్రభాతవార్త:

ఈనెల 19 వరకు ఓటర్ నమోదు ప్రక్రియ, మరణించిన వారి వివరాలు, అడ్రస్ మార్పులు, పెళ్లి చేసుకొని వెళ్లిపోయిన వారి వివరాలు, సంబంధిత పోలింగ్ స్టేషన్ పరిధిలోని ఓటర్ల ఇండ్లకు వెళ్లి కుటుంబ సభ్యులను సంప్రదించి వారి యొక్క పేర్లు సంబంధిత ఫారాలలో పూరించి ఓటరు జాబితా నుంచి తీసివేయాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి 110 పినపాక ఎస్టీ నియోజవకర్గం ఇఆర్ఓ ప్రతీక్ జైన్ అన్నారు. సోమవారం హైదరాబాదు నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, రాష్ట్ర జాయింట్ ప్రధాన ఎన్నికల అధికారి సర్ఫరాజ్ అహ్మద్, ఇతర రాష్ట్ర స్థాయి అధికారులతో కలిసి రాష్ట్ర శాసనసభకు జరగబోయే సాధారణ ఎన్నికలపై జిల్లా ఎన్నికల అధికారులతో నిర్వహించిన వీడియో సమావేశంలో ఐటీడీఏ కాన్ఫరెన్స్ హాల్‌లో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ పాల్గొన్నారు. రాష్ట్రంలో రాబోయే అసెంబ్లీ



ఎన్నికల నిర్వహణ కొరకు ఓటర్ నమోదు ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని, అర్హులైన ప్రతి ఒక్కరికి జాబితాలో పేర్లు నమోదు చేయాలని, గత ఎన్నికలలో తక్కువ పోలింగ్ శాతం నమోదైన పోలింగ్ స్టేషన్లను గుర్తించి, ఈసారి ఓటర్లకు అవగాహన కల్పించి ప్రతి ఒక్కరు ఓటు వేసేలా 100 శాతం పోలింగ్ అయ్యేలా చూడాలని, అలాగే పొలిటికల్ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు ఏర్పాటు చేసిన వివరాలు బిఎల్ఓ దగ్గర ఉన్న ఓటర్ల జాబితా తప్పనిసరిగా పరిశీలించాలని, స్పెషల్ క్యాంపయింగ్ ద్వారా ఎంత శాతం ఓటర్ నమోదు చేశారు. వాటికి సంబంధించిన వివరాలు అన్ని డాటాలో పొందుపరచాలని, అలాగే మారుమూల ఆదివాసీ గిరిజన గ్రామాలలో ఉన్న పివిటీ జి ఓటర్లు, ఆదివాసీ గిరిజనులకు సంబంధించిన ఓటర్లు అలాగే సెక్స్ వర్కర్లు, ట్రాన్స్ జెండర్స్ అందరిని గుర్తించి కేటగిరీ వైజ్‌గా అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటరుగా నమోదు చేయాలని, 18 నుంచి 19 సంవత్సరాలు నడుస్తున్న ప్రతి ఒక్కరికి ఎవరిని వదలకుండా ఓటరు జాబితాలో నమోదు చేసి ఈసారి జరగబోయే ఎలక్షన్‌లలో ప్రతి పోలింగ్ స్టేషన్‌లో 100 శాతం పోలింగ్ అయ్యేలా చూడాలని, ప్రతి పోలింగ్ స్టేషన్‌లో అన్ని సౌకర్యాలు కల్పించాలని అన్నారు. ముఖ్యంగా దివ్యాంగులు, 80 సంవత్సరాలు నిండిన వారు, సెక్స్ వర్కర్లకు వెబ్సైట్‌లో నమోదు చేసి తప్పనిసరిగా మార్కింగ్ వేయాలని, కాలేజీ, పాఠశాలల్లో ఓటర్ అవేర్నెస్ ప్రోగ్రాం ఏర్పాటు చేసి, బిఎల్ఓ యాప్, ఓటర్ హెల్ప్ లైన్ తప్పనిసరిగా ప్రజలకు అర్థమయ్యే రీతిలో చెప్పి ఓటర్ నమోదు ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. అనంతరం ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ మాట్లాడుతూ.. తమరి సూచనలు మేరకు ఎస్టీ పినపాక 110 నియోజకవర్గంలో ప్రత్యేక ఓటర్ నమోదు క్యాంపులు ఏర్పాటు చేశామని, ఇప్పటివరకు ఫారం 6 ద్వారా 4238 మందికి ఓటర్ నమోదు చేశామని, ఫారం 8 ద్వారా సవరణలు బదిలీలు అయిన ఓటర్లకు 6381 మందికి చేయడం జరిగింది. ఫారం 7 ద్వారా 2619 మంది ఓటర్లను తొలగించడం జరిగిందని సీఈఓకు వివరించారు. ఈ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గం ఎలక్షన్ నయాబ్ తహసిల్దార్ నాగరాజు, ఏఈఆర్ఓ రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రూ.7.20 లక్షల విలువ గల నిషేధిత గంజాయి పట్టివేత

**-వివరాలు వెల్లడించిన సీఐ నాగరాజురెడ్డి**

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:



భద్రాచలం ఏఎస్పి పారితోష్ పంకజ్ ఐపీఎస్ ఉత్తర్వుల మేరకు సోమవారం ఉదయం ఆర్టీసీ బస్ స్టాండ్ వద్ద విజయ లక్ష్మి ఎస్ఐ, పోలీస్ సిబ్బంది పెట్రోలింగ్‌లో భాగంగా తనిఖీలు చేస్తుండగా అనుమానస్పదంగా కనిపించిన వారిని ఆరా తీసారు. పొంతన లేని సమాచానం చెప్పిన వారిని అదుపులోకి తీసుకుని తనిఖీ చేయగా నిషేధిత గంజాయి లభ్యమైంది. దీంతో భద్రాచలం సీఐ పింగళి నాగరాజురెడ్డి కేసు నమోదు చేసి వివరాలు వెల్లడించారు. ఢిల్లీకి చెందిన ఇద్దరు షర్మిల, బుద్దు మరొక(ఒక మైనర్)లు 36 కిలోల గంజాయినీ ఆంధ్ర, ఒరిస్సా సరిహద్దులలోని బలిమెల వద్ద కొనుగోలు చేసి ఢిల్లీలో అమ్ముటకు అక్రమంగా తరలిస్తుండగా పట్టుకోవడం జరిగిందని, ఢిల్లీలో కొనుగోలు చేసే వారు ఐదుగురు శాబీర, తోటారం, సారిక, ఇదొని, షకీలా లాల్‌లు పరారిలో ఉన్నారు. గంజాయి విలువ రూ.7.20లక్షలు ఉంటుందని వెల్లడించారు. కేసు నమోదు చేసి ఇద్దరు నిందితులను రిమాండ్‌కు తరలించడం జరిగిందని పేర్కొన్నారు.

# ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి బల్లా సాయికుమార్ మృతి

**-విద్యార్థి యువజన నేతగా గుర్తింపు**

**-కార్మిక సమస్యల పరిష్కరంలో అలుపెరుగని కృషి**

**-పలువురి పార్టీ, పట్టణ ప్రముఖుల సంతాపం**

భద్రాచలం ప్రభాతవార్త:

భద్రాచలం పట్టణ సిపిఐ నాయకుడు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి బల్లా సాయికుమార్(31) అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. జ్వరం రావడంతో పట్టణంలో ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్సలు అందించి, అనంతరం మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ఆసుపత్రిలో వైద్య పరీక్షలు అందిస్తుండగా ఆరోగ్య పరిస్థితి విషమించి మృతి చెందారు. చిన్న నాటి నుండే కమ్యూనిస్టు భావాజాలాన్ని అలవర్చుకున్న సాయికుమార్ విద్యార్థి దశలో సిపిఐ అనుబంధ ఏఐఎస్ఎఫ్ నాయకుడిగా విద్యారంగ సమస్యల పరిష్కరం కోసం తీవ్ర కృషి చేశారు. ప్రభుత్వ విద్యావిధానంపై ప్రభుత్వాలు అనుసరిస్తున్న తీరు తెన్నులపై ఆయన గళమెత్తారు. ఆ తర్వాత ఏఐవైఎఫ్ జిల్లా నాయకుడిగా, రాష్ట్ర నాయకుడిగా తనదైన శైలిలో ఉద్యమాలు నిర్వహించారు. నేటి యువతనే దేశానికి వెన్నుముకని నమ్మిన ఆయన యువజన సమస్యల పరిష్కారం కోసం అనేక పోరాటాలు నిర్వహించారు. ఎదిగిన కొద్ది ఒదిగే నైజం ఉన్న సాయి ఏఐటియూసీ జిల్లా కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్నారు. కార్మిక



సమస్యల పరిష్కారం కోసం, హక్కుల పరిరక్షణ కోసం ఎనలేని కృషి చేశారు. కార్మిక వాడల్లో, అడ్డాలో ఏఐటీయూసీ బలోపేతానికి కృషి చేస్తూ అందరికీ అనునిత్యం అందుబాటులో ఉండేవాడు. కాలనీల్లో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం జనాలను సమీకరించి వినతిపత్రాలు తయారు చేసి అధికారుల వద్దకు వెళ్లి నిరసన తెలిపేవాడు. ఆయన కృషితో కాలనీల్లో నెలకొన్న అనేక సమస్యలు పరిష్కారమయ్యాయి. ప్రధానంగా గ్రామపంచాయతీ వర్కర్ల సమ్మె కాలంలో వారికి అండదండగా ఉంటూ ధైర్యాన్ని కల్పించి సమ్మె విజయవంతం అయ్యేందుకు చురుకుఐన పాత్ర పోషించారు. రెండో ఏఎన్ఎంలు చేసిన దీక్షలను దగ్గరుండి నడిపించి అధికారులకు మెమోరాండాలు ఇప్పించారు. నిత్యం సిపిఐ డివిజన్ కార్యాలయంలో అందుబాటులో ఉంటూ ఎవరికి ఏ సమస్య వచ్చిన దగ్గర ఉండి పరిష్కరించేంత వరకు విశ్రమించే వాడు కాదు. సాయికి తండ్రి, తల్లి, సోదరుడు, సోదరీమణులు ఉన్నారు. ఆయన మరణ వార్త తెలుసుకున్న పలువురు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తున్నారు. అందరి తలలో నాలుకై ఉండే సాయి ఇక లేడు అనే చేదు వార్తను సిపిఐ శ్రేణులతో పాటు ఇతర పార్టీల నేతలు, సన్నిహితులు, అభిమానులు జీర్ణించుకోలేక పోతున్నారు. సాయి కుటుంబానికి తీవ్ర సంతాపాన్ని సానుభూతిని వ్యక్తం చేస్తున్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, జిల్లా కార్యదర్శి ఎస్కే.సాబీర్ పాషా, రాష్ట్ర కార్యవర్గ రావులపల్లి రాంప్రసాద్, బి.అయోధ్య, రాష్ట్ర సమితి సభ్యులు కల్లూరి వెంకటేశ్వరరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు రావులపల్లి రవికుమార్, పట్టణ కార్యదర్శి ఆకోజు సునీల్‌కుమార్ సంతాపం ప్రకటించి సానుభూతిని వ్యక్తం చేశారు. సిపిఐ నాయకులు తమ్మల్ల వెంకటేశ్వరావు, ఎస్వీఎస్ నాయుడు, భద్రాద్రి వెంకటేశ్వరరావు, సత్యానంద్, కుంజా శ్రీనివాస్, రామిరెడ్డి, త్రిమూర్తులు, మహేష్, మువ్వా రామలక్ష్మితో పాటు సిపిఎం, కాంగ్రెస్, టిడిపి, సిపిఐఎంఎల్, సిపిఐ(ఎంఎల్) ప్రజాపంథాతో పాటు పలు పార్టీల ప్రజా సంఘాలు, గిరిజన సంఘాల నాయకులు సంతాపాన్ని ప్రకటించిన వారిలో ఉన్నారు.

# ఇంపాక్ట్ మెగా ఫైనల్ సర్టిఫికెట్ అందుకున్న సునీత

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

బూర్గంపహాడ్ తహసిల్దార్ కార్యాలయంలో సర్వేయర్‌గా పనిచేస్తున్న సునీత ఇంపాక్ట్ సర్టిఫికెట్ ఆదివారం హైదరాబాద్‌లో ఇంపాక్ట్ సంస్థ నాగేశ్వరావు చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. వివిధ ప్రభుత్వ పాఠశాలల్లోని బాలబాలికలకు వ్యక్తిత్వ వికాస తరగతులు నిర్వహించి, ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు గాను ఇంపాక్ట్ మెగా సర్టిఫికెట్‌కి ఎంపికయిన సందర్భంలో సికింద్రాబాద్ ప్యాట్నీ సెంటర్‌లో గల హర హర కళాభవన్‌లో ఇంపాక్ల్ మెగా ఫైనల్ సర్టిఫికెటును ఆమె అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఇంపాక్ట్ ఫైనల్ సర్టిఫికెట్‌ను అందుకోవడం చాలా సంతోషంగా ఉందని, రాబోయే రోజుల్లో ప్రభుత్వ పాఠశాల్లో చదువుతున్న విద్యార్థులకు మరెన్నో మోటివేషన్ క్లాసులు నిర్వహించి వారి లక్ష్యాన్ని చేరుకోవడంలో తన సాయ శక్తులా కృషి చేస్తానని ఆమె తెలియజేసారు.






# తెలంగాణ ఆడబిడ్డలకు భరోసా కళ్యాణలక్ష్మి

## -మధిరలో 106మందికి చెక్కుల పంపిణీలో'లింగాల'



మధిర,సెప్టెంబర్11ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి పేదింటి ఆడబిడ్డకు వివాహానికి ఆర్థిక భరోసాను కల్పిస్తూ అండగా సిఎం కెసిఆర్ ఉన్నారని జిల్లా పరిషత్‌ఛైర్మన్ లింగాలకమల్‌రాజ్ అన్నారు. సోమవారం మధిర తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో నాయబ్‌తహశీల్దార్ కృష్ణసాగరపురాజేష్ అధ్వర్యంలో ఏర్పాటుచేసిన కళ్యాణలక్ష్మి,షాదీముబారక్ చెక్కుల పంపిణీలో ఆయన పాల్గొన్నారు. ఎస్సీ,ఎస్టీ,బిసి,మైనార్టీలకు చెందిన 106మందికి రూ.1.08కోట్ల చెక్కులను పంపిణీచేసారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ఎదురైన ఓపేదింటి ఆడబిడ్డ పెళ్ళి సంఘటన తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం తరువాత సిఎం స్వీయఅనుభవంతో రూపుదాల్చింది ఈపథకమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అమలుచేస్తున్న సంక్షేమపథకాలు ప్రజలందరికి అందించడం జరుగుతున్నదన్న ఆయన, కళ్యాణలక్ష్మిపథకంతో పాటు పలు అభివృద్ది సంక్షేమపథకాలు దేశంలోని అనేక రాష్ట్రాలు అమలుచేసే దిశగా చర్యలు చేపడుతుండడం ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమన్నారు. అధికారం వస్తే అమలుచేస్తామంటూ ప్రచారాలు చేసుకుంటున్న పార్టీలకంటే ఇప్పటికే ఆచరణలో అమలుచేస్తూ ఆడబిడ్డలకు అండగా, ప్రతి ఇంటికి సంక్షేమాన్ని అందిస్తూ వస్తున్న సిఎంకెసిఆర్‌ను మరోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసేందుకు ప్రతి ఒక్క ఆడబిడ్డ అండగా నిలవాలన్నారు. ఈకార్యక్రమంలో ఎఎంసి ఛైర్మన్ బంధంశ్రీనివాసరావు,రైతుబంధు కన్వీనర్ చావావేణు, కౌన్సిలర్లు కళ్యాణికిరణ్,గద్దలమాధురి,మాధవి,వైవి.అప్పారావు తదితరులున్నారు.

## బిజెపి నాయకుల అరెస్ట్



ప్రభాతవార్త బోనకల్ – రాష్ట్ర వ్యాప్తంగా ఆశా వర్కర్లు, రెండో ఎఎన్ఎంలు చేస్తున్న సమ్మెకు సంఘీభావం తెలుపుతున్న బిజెపి నాయకులను బోనకల్ మండల పోలీసులు అరెస్ట్ చేశారు. అరెస్ట్ అయిన వారిలో ఎస్సీ మెర్చా జిల్లా ఉపాధ్యక్షులు తాళ్లూరి సురేష్, యువ మోర్చా మండల అధ్యక్షులు కాలసాని పరశురాం ఒబిసి మండల అధ్యక్షులు మరీదు పరశురాముడు ఉన్నారు.

## అమరుల స్మారకార్థం వారోత్సవాలు



ప్రభాతవార్త బోనకల్ సెప్టెంబర్ 11

భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి అమరులైన 4500 మంది స్మారకార్థం తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను నిర్వహిస్తున్నట్టు సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు అన్నారు. రాపల్లి గ్రామంలో సోమవారం సాయుధ పోరాట యోధుడు నల్లమల్ల సత్యనారాయణ స్థూపానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. దేశ్‌ముఖ్‌లు, జమీందారులు, దొరలు గ్రామాలపై పడి నానా అరాచకాలు సృష్టించేవారన్నారు. వీరిని ఎదురించి జరిగిన పోరాటంలో నాలుగున్నర వేల మంది తెలంగాణ ప్రజలు తమ ప్రాణాలు కోల్పోయారన్నారు. కమ్యూనిస్టు హైదరాబాద్ అక్రమించే చివరి దశలో ప్రాణాలపై ఆశ వదులుకున్న నిజాం నవాబు భారత ప్రభుత్వానికి లొంగిపోయాడన్నారు. 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ రాష్ట్రం భారతదేశంలో కలవడంతో తెలంగాణ సాయుధ పోరాటానికి ముగింపు జరిగిందన్నారు. ఈ నెల 17న హైదరాబాద్‌లో జరిగే తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు ముగింపు సభకు వేలాదిగా తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏనుగు రవికుమార్, ఏనుగు రామకృష్ణ, కొండపనేని రాధకృష్ణ, వేణు, అఖిల పక్ష నాయకులు పాల్గొన్నారు.

## వర్గీకరణపై పార్టీలు మౌనంవీడాలి



మధిర,సెప్టెంబర్11ప్రభాతవార్త

వర్గీకరణపై రాష్ట్రంలోని అన్ని రాజకీయపార్టీల నాయకులు మౌనంవీడి తమ అభిప్రాయాలను వెల్లడించాలని ఎమ్మార్పిఎస్ జిల్లా అధ్యక్షుడు కూరపాటిసునీల్‌మాదిగ అన్నారు. ప్రస్తుత పార్లమెంట్‌సమావేశాల్లో వర్గీకరణ బిల్లుకు చట్టబద్దతను కల్పించాలని కోరుతూ తహశీల్దార్‌కార్యాలయం ఎదుట నిర్వహిస్తున్న దీక్షలను ఆయన ప్రారంభించారు. ఇంఛార్జ్ కోటహనుమంతు ఆధ్యక్షతన జరిగిన దీక్షల్లో సీనియర్ నాయకులు కనకపూడిశ్రీను, రాయబారపుదాసు, కొండూరురాజేష్,పవన్‌కళ్యాణ్,మంగయ్య,ప్రవీణ్‌కుమార్,రాజేష్‌తదితరులు పాల్గొన్నారు. ఎమ్మార్పిఎస్ దీక్షలకు బిఆర్ఎస్ సీనియర్‌నాయకుడు బొమ్మెరరామ్మూర్తి సంఘీబావం ప్రకటించారు. వర్గీకరణ బిల్లును తక్షణమే పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలని డిమాండ్‌చేసారు.

## అర్హులకు ఇళ్ళు, ఇళ్ళ స్థలాలు కేటాయించాలి



తల్లాడ, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త

గృహలక్ష్మి పథకంలో అర్హులైన నిరు పేదలకు ఇళ్ళు, ఇళ్ళ స్థలాలు కేటాయించాలని కోరుతూ సిపిఐ (ఎంఎల్) ప్రజాపంథా ఆధ్వర్యంలో సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ (ఎంఎల్) ప్రజాపంథా ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్‌కె. లాల్‌మియా మాట్లాడుతూ గృహలక్ష్మి పథకంలో అర్హులైన నిరుపేదలకు కేంద్ర ప్రభుత్వం నుంచి రూ. 5 లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ. 5 లక్షలు నిధులు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొండే వెంకటేశ్వర్లు, డి. శ్రీనివాసరావు, డి. రమణ, కిషిందర్‌రావు, నాన్కియా నాగేశ్వరరావు, రాంబాబు, కృష్ణ పాల్గొన్నారు.

## సీనియర్ కాంగ్రెస్‌నాయకుడు 'సామినేని' మృతి



మధిర,సెప్టెంబర్11ప్రభాతవార్త

మండల పరిధిలోని ఖమ్మంపాడు గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్‌నాయకుడు సామినేనికోటేశ్వరరావు(52) సోమవారం అనారోగ్యంతో మృతిచెందాడు. గ్రామంలో పార్టీకి వెన్నంటి ఉంటూ బలమైన నిర్మాణానికి కృషిచేస్తున్న కోటేశ్వరరావు మృతి కాంగ్రెస్‌పార్టీకి తీరని లోటని సిఎల్‌పినేత మల్లుభట్టివిక్రమార్క సతీమణి మల్లునందిని నివాళులర్పించారు. ఆయన మృతిచెందిన విషయాన్ని తెలుసుకున్న ఆమె, మండల అధ్యక్షుడు సూరంశెట్టికిశోర్‌తో పాటు ముఖ్యనాయకులతో కలిసి ఆయన పార్థీవదేహాన్ని సందర్శించి నివాలులర్పించారు. కుటుంబాన్ని ఓదార్చిన ఆమె పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు.

## చిన్నలింగాపూర్ ఎంపిటిసి రాము ఔదార్యం

తంగళపల్లి, ప్రభాతవార్త :

తంగళపల్లి మండలం చిన్నలింగాపూర్ గ్రామానికి చెందిన దబ్బేట లచ్చయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా ఆయన కుటుంబాన్ని ఎంపిటిసి బైరినేని రాము పరామర్శించి 50 కేజీల బియ్యం అందజేశారు. సాయం అందించిన ఎంపిటిసి రాముకు దబ్బేట లచ్చయ్య కుటుంబ సభుయలు కృతజ్ఞతలు తెలిపారు.

## పేదలకు ఆర్థిక చేయూత



ముదిగొండ, సెప్టెంబర్ 11,ప్రభాతవార్త :

మండలంలోని బాణాపురం గ్రామంలో ముస్లీం సోదరులు ఒక యూత్‌గా ఏర్పడి ఆ యూత్‌కి ఇస్లామిక్ నామకరణ చేసి పేద ముస్లీంలకు వారి యూత్ తరుపున గత కొంతకాలంగా సేవా కార్యక్రమాలు చేయడం జరుగుతుంది. భాణాపురంలో నూతనంగా నిర్మించబడిన దర్గా నిర్మాణం కొరకు ఇస్లామిక్ యూత్ తరుపున సహాయ సహకారాలు అందించారు. అదే విదంగా బాణాపురం గ్రామంలో సోమవారం జరిగినటువంటి ముస్లీం మహిళ వివాహనికి ఆర్థిక సహాయంగా రూ. 15వేలను, దంపతులకు పెళ్ళి బట్టలను కూరాన్‌ను ఇస్లామిక్ యూత్ తరుపున యూత్ సభ్యులు నూతన దంపతులకు బహుకరించారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు ముస్లీం సోదరులు పాల్గొన్నారు.

## 'బొగ్గుల'కుటుంబాన్ని పరామర్శించిన 'పొంగులేటి'



మధిర,సెప్టెంబర్11ప్రభాతవార్త

మండల పరిధిలోని జాలిముడి గ్రామానికి చెందిన బిఆర్ఎస్‌పార్టీ మండల కార్యదర్శి బొగ్గులభాస్కర్‌రెడ్డి తండ్రి నాగభూషణరెడ్డి ఇటీవలి మృతిచెందగా, వారి కుటుంబాన్ని కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర ఎన్నికల కమిటి కో-కన్వీనర్ పొంగులేటిశ్రీనివాసరెడ్డి గ్రామానికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించారు. నాగభూషణరెడ్డి చిత్రపటానికి నివాళులర్పించిన ఆయన కుటుంబసభ్యులకు సంతాపాన్ని తెలిపారు. ఈకార్యక్రమంలో ఆయన వెంట కాంగ్రెస్‌పార్టీ నాయకులు డా.కోటరాంబాబు, అయిలూరి వెంకటేశ్వరరెడ్డి, దేవిశెట్టిరంగారావు, వేమిరెడ్డిలక్ష్మారెడ్డి, యన్నం కోటేశ్వరరావు, యర్రగుంట రమేష్, బండి వెంకటేశ్వర్లు, తడికమళ్ళ ప్రభాకర్,నంద్రు విజయారావు తదితరులున్నారు.




# తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి



కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 11 - ప్రభాతవార్త:

తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని కోరుతూ కొత్తగూడెం చిల్డ్రన్స్ పార్కు వద్ద సోమవారం తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవ శాంతి దీక్ష నిర్వహించారు. ఈ దీక్షకు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా కన్వీనర్ ఎండీ మంజూరు మద్దతు తెలిపారు. జనసేన కొత్తగూడెం ఇంచార్జి వేముల కార్తీక్ మాట్లాడుతూ... తన తండ్రి వేముల సూర్యనారాయణ 1969లో తెలంగాణ తొలిదశ ఉద్యమంలో దస్తగిరి రాంచందర్ పోలీసుల తూటాలకు బలి అయినప్పుడు తృటిలో ప్రాణాపాయం నుంచి బయటపడి వరంగల్ సెంట్రల్ జైలుకు పంపిన సంఘటన, 2001లో కొత్తగూడెం నియోజకవర్గంలో మొదట టీఆర్ఎస్ జెండా పట్టుకొని పార్టీని అభివృద్ధి చేయడానికి ఆయన పడిన కష్టాన్ని గుర్తు చేసుకున్నారు. తెలంగాణ ఉద్యమకారులు తమ ఇంట్లో వ్యక్తులతో సమానంగా భావిస్తానని వారు ఎప్పుడు పిలిచిన జనసేన పార్టీ తరపున అండగా ఉంటామని అన్నారు. ఉద్యమకారులు చేస్తున్న దీక్షను నిమ్మరసం ఇచ్చి విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన టౌన్ ప్రెసిడెంట్ సాధిక్‌పాషా, సాయి అనీత్, బాలకృష్ణ, దేవా గౌడ్, రామిశెట్టి రామకృష్ణ పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ అండగా ఉంటుంది

కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 11 - ప్రభాతవార్త:



ప్రజా సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తోట దేవీప్రసన్న అన్నారు. గడపగడపకు మహిళా కంగ్రెస్ ప్రచార కార్యక్రమంలో భాగంగా దమ్మపేట మండలంలో ఆమె విస్తృతంగా పర్యటించి మహిళలతో మాట్లాడారు. జిల్లా మహిళా కాంగ్రెస్ కార్యదర్శి పొదిలి జ్యోతి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడుతూ.. ఈ పెత్తందారుల అరాచక పాలన పట్ల ప్రజలను చైతన్యం చేస్తూ గడప గడపకు మహిళా కాంగ్రెస్ అవినీతి ప్రభుత్వాలపై తిరగబడి తిరిమికొట్టాలి అనే నినాదంతో ముందుకు పోతూ కాంగ్రెస్ పార్టీ డిక్లరేషన్ ప్రజలకు తెలియచెప్పారన్నారు. ఈ కార్యక్రమంలో పందాల సరిత, బోడ దివ్య, బురుగు పద్మశ్రీ, రమాదేవి, పద్మ, నాగలక్ష్మీ, శ్రీలక్ష్మీ, సావిత్రి, నాగమణి, లక్ష్మీలు పాల్గొన్నారు.

## రెడ్డిమళ్లకు బీసీ సంఘం ఘన నివాళి

కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 11 - ప్రభాతవార్త:



జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు మాడిశెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం సీనియర్ నాయకుడు రెడ్డిమళ్ల వెంకటేశ్వరరావు ఆకస్మిక మృతికి చింతిస్తూ ఆయన ఆత్మశాంతి కోసం నివాళులర్పించారు. రెడ్డిమళ్ల చిత్రపటానికి పూలమాల వేసి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కొదుమూరు సత్యనారాయణ, బండి రాజుగౌడ్, పితాని సత్యనారాయణ, గుమలాపురం సత్యనారాయణ, కురిమెళ్ల శంకర్, కాసోజు రామాచారి, కటుకూరి రవి, వెంకన్న యాదవ్‌లు పాల్గొన్నారు.

## సాయికుమార్ మృతికి సంతాపం

కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 11 - ప్రభాతవార్త:



సీపీఐ జిల్లా సమితి సభ్యులు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి, యువజన సమాఖ్య మజ్జి జిల్లా అధ్యక్షుడు బల్లా సాయికుమార్ (35) అనారోగ్యంతో సోమవారం ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో మృతి చెందారు. అనారోగ్యానికి గురైన సాయికుమార్‌ను కుటుంబ సభ్యులు, సీపీఐ నాయకులు భద్రాచలం నుంచి ఖమ్మంకు తరలించారు. ఆరోగ్యం క్షీణించి సాయికుమార్ మృతి చెందారు. సాయికుమార్ మృతిపట్ల సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా, రావులపల్లి రాంప్రసాద్ సంతాపం తెలిపారు.

## అంగన్‌వాడీ సమ్మె విచ్ఛిన్నానికి ప్రభుత్వం కుట్రలు

కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 11 - ప్రభాతవార్త:



అంగన్‌వాడీ నిరవధిక సమ్మె విచ్ఛిన్నం చేసేందుకు రాష్ట్ర బీఆర్ఎస్ ప్రభుత్వం కుట్రలకు పంచాయతీ కార్మికులు, మధ్యాహ్న భోజన వర్కర్లు, ఆశాలు, ఐకేపీ, వీవోఏలు బలి కావద్దని, సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఏజే రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం కార్మికులను మోసం చేయడంలో దిట్ట అని, కార్మికుల జీవితాలతో చెలగాటం ఆడుతుందని విమర్శించారు. వివిధ రంగాల కార్మికులు సమ్మెలో పెట్టిన కనీస వేతనం, పర్మినెంట్, రిటైర్మెంట్, బెనిఫిట్స్, ప్రమాద బీమా సౌకర్యం తదితర అంశాలపై మంత్రులు ఇచ్చిన హామీల అమలుకై సమ్మెలోకి వెళ్తే, సమ్మెకంటే రెండు రోజుల ముందునుండే సమ్మె విచ్ఛిన్నం చేయడానికి అనేక కుట్రలను పన్నడం అలవాటైపోయిందని అన్నారు.

## అధ్యాపకుడు వెంకటేశ్వర్లుకు డాక్టరేట్

లక్ష్మీదేవిపల్లి, సెప్టెంబర్ 11 - ప్రభాతవార్త:



మండలంలోని శ్రీరామచంద్ర ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో వాణిజ్యశాస్త్ర అధ్యాపకుడు అమరబాదు వెంకటేశ్వర్లు అలియాస్ వెంకట్ డాక్టరేట్ పట్టా పొందారు. మధ్యప్రదేశ్‌లోని చత్తార్‌పూర్‌లో ఉన్న శ్రీకృష్ణ యూనివర్సిటీలో యాన్ ఎంప్రికల్ అసెస్‌మెంట్ ఆఫ్ ది ఇండియన్స్ స్టాక్ మార్కెట్స్ పెర్ఫార్మెన్స్ అండ్ మైక్రో ఎకానమిక్ అనే అంశంపై పరిశోధన చేసి సమర్పించిన సిద్ధాంత వ్యాసానికి పీహెచ్‌డీని ప్రధానం చేసినట్లు యూనివర్సిటీ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ హవీలా, అధ్యాపకులు, సిబ్బంది వెంకట్‌ను అభినందించారు.

## గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరపాలి

పాల్వంచ, సెప్టెంబర్ 11 - ప్రభాతవార్త:

ఈ నెల 18వ తేదీ నుంచి జరిపేగణేష్ ఉత్సవాలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో జరపాలని డీసీఎంఎస్‌వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. స్థానిక సబ్ స్టేషన్ ఏరియాలో పెద్దమ్మతల్లి గుడి డైరెక్టర్, బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు బేతంశెట్టి విజయ్, బేతంశెట్టి వెంకటేశ్ ఆధ్వర్యంలో జరిపే ఉత్సవాల మంటపానికి సోమవారం కొత్వాలతో పాటు బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు మంతపురి రాజుగౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్‌వీఆర్‌కే ఆచార్యులు భూమి పూజలో పాల్గొన్నారు.

## బిల్లులు మంజూరు చేయాలని కలెక్టర్‌కు వినతి

లక్ష్మీదేవిపల్లి, సెప్టెంబర్ 11 - ప్రభాతవార్త:



మండలంలోని జెడ్పీహెచ్ఎస్ మైలారంలో అదనపు తరగతి గదుల నిర్మాణానికి టెండర్ దక్కించుకొని నిర్మాణం పూర్తి చేశామని, అయినా తమకు ఇంకా బిల్లులు మంజూరు చేయలేదని, వెంటనే తమకు బిల్లులు మంజూరు చేయించాలని కాంట్రాక్టర్ సకినాల వెంకటేశ్వరరావు కోరారు. సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన గ్రీవెన్స్‌డేలో వినతి పత్రాన్ని అందించారు. 2019లో పనులు దక్కించుకున్న తాను మైలారం పాత స్కూల్‌పై ఫ్లోర్‌లో పనిని మొదలు పెట్టించారని, ఏఈ రాజ్‌గోపాల్ ఆ పనిని పై ఫ్లోర్‌లో పనులు చేయమని చెప్పగా దాదాపు 70 శాతం పని పూరినత అయిన తర్వాత మెట్లు కట్టాలని చెప్పారని, అయితే ఐరన్ మెట్లు పెడదామని నిర్ణయించుకున్నారని, ఈ పనులను పూర్తి అయ్యేలోపు 2020లో ఫిబ్రవరి నెలలో తన తల్లి చనిపోయిందని, అందువల్ల పనులు ఆలస్యమయ్యాయని అన్నారు. అనంతరం కరోనా లాక్‌డౌన్ కావడంతో పనులు ఎక్కడివక్కడే ఆగిపోయాయని, 2022 సెప్టెంబర్‌లో మరలా పనులు పూర్తి చేయించామని, హ్యాండ్ ఓవర్ లెటర్ ఏఈకు అప్పగించామని, అయినా ఇప్పటి వరకు బిల్లు ఇవ్వలేదని, వెంటనే బిల్లు ఇచ్చేలా చూడాలన్నారు.

## సాయుధ పోరాటానికి నాందిపలికింది లాల్‌జెండానే

సుజాతనగర్, సెప్టెంబర్ 11 - ప్రభాతవార్త:



తెలంగాణ సాయుధ పోరాటానికి నాంది పలికింది ఎర్ర జెండానేనని, నాడు నిజాం రాజుకు వ్యతిరేకంగా దొరలు, దేశముఖులు, రజాకారుల మూకలను తరిమికొట్టి రాచరిక వ్యవస్థను అంతమొందించి తెలంగాణను విశాల భారతంలో విలీనం చేసి స్వేచ్ఛాయుత తెలంగాణను నిర్మించింది కమ్యూనిస్టులేనని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. మండలంలోని నాయకులగూడెం గ్రామంలో తెలంగాణ సాయుధ పోరాటానికి పిలుపునిచ్చారు. రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, మోహియుద్దీన్ పిలుపుతో మహోద్యమం ప్రారంభం అయిందని అన్నారు. ఈ నెల 17న హైదరాబాద్‌లో జరిగే విలీనం దినం బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సాబీర్‌పాషా, వై. శ్రీనివాసరెడ్డి, నలిగంటి శ్రీనివాస్, చంద్ర నరేంద్రకుమార్, దమ్మాలపాటి శేషయ్య, భూక్యా దస్రు తదితరులు పాల్గొన్నారు.

# పీవైఎల్ మండల మహాసభ విజయవంతం

## -సభలో పాల్గొన్న పాల్వంచ డివిజన్ కార్యదర్శి ఆర్కే



**ములకలపల్లి, సెప్టెంబరు 11 ప్రభాతవార్త :** ములకలపల్లి మండలంలో పగడాల వెంకన్ననగర్ సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా కార్యాలయంలో ములకలపల్లి మండల 8వ మహాసభ ఒరుగంటి శ్రీను, ఈసం శివ, మిడియం నరేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సభలో పాల్వంచ సబ్‌డివిజన్ కార్యదర్శి కొర్సా రామకృష్ణ పాల్గొని సంతాప తీర్మానం ప్రవేశపెట్టి అమరులైన పీవైఎల్ కామ్రేడ్లకు నివాళులర్పించారు. అనంతరం డివిజన్ కార్యదర్శి కోర్స రామకృష్ణ మాట్లాడుతూ నేటి భవిష్యత్ యువతరం మీద ఆధారపడి ఉందని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువతరాన్ని మోసం చేసి పాలిస్తున్నాయన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్, కేంద్రంలో బీజేపీప్రభుత్వాలు యువతను ఉద్యోగాల పేరుతో మోసం చేస్తున్నాయన్నారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల ప్రభుత్వం దృష్టిసారించి జ్వరాలు రాకుండా పారిశుధ్య చర్యలు ముమ్మరం చేయడంతో పాటు హెల్త్‌క్యాంపులు నిర్వహించాలన్నారు. గల్లీకో బెల్టుషాపుతో యువత మద్యానికి బానిసలవుతున్నారన్నారు. అనంతరం 21 మందితో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షులుగా ఒరుగంటి శ్రీను, సంఘ ప్రధాన కార్యదర్శి పద్దం లక్ష్మణ రావు, ఉపాధ్యక్షులుగా వగ్గెల వెంకటేష్, సహాయ కార్యదర్శిగా సోయం బాబూ రావు, కోశాధికారిగా మడివి సునీల్, సభ్యులుగా పలువురు ఎన్నిక య్యారు. నూతన కార్యవర్గం 15న అశ్వారావుపేట మండలం కొత్త కావడిగుండ్లలోని పుల్లన్న నగర్‌లో జరిగే మహాసభకు హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభలో మండలంలోని గ్రామకమిటీలు, సంఘ ప్రతినిధులు, ముఖ్యనాయకులు పాల్గొన్నారు.




## సాఫ్ట్‌బాల్ ఎగ్జిక్యూటీవ్ మెంబర్‌గా నవీన్‌కుమార్ ఏకగ్రీవం

**కొత్తగూడెం స్పోర్ట్స్, సెప్టెంబర్ 11 - ప్రభాతవార్త:**



తెలంగాణ సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 10వ తేదీన హైదరాబాద్‌లోని లక్డీకపూల్‌లో ఉన్న శ్రీకృష్ణ హోటల్‌లో అసోసియేషన్ ఎన్నికలు జరిగాయి. సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ ఎగ్జిక్యూటీవ్ మెంబర్‌గా నవీన్‌కుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## అంగన్ వాడీల సమస్యలు పరిష్కరించాలి

### ఎంపిడిఓ కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్షలు

**ప్రభాతవార్త పినపాక 11**



అంగన్ వాడీలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలోని ఎంపిడీఓ కార్యాలయం ఎదు సోమవారం రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా అంగన్‌వాడల దీక్షకు సీఐటియూ, ఎఐటీయూ యూనియన్ నాయకులు మద్దతు తెలిపారు. అంగన్‌వాడీ టీచర్లు మాట్లాడుతూ తమ సమస్యలు పదేపదే మొర పెట్టుకుంటున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేనద్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి తమ సమస్యలు పరిష్కరించాలని, లేకుంటే పోరాటం మరింత ఉధృతం చేస్తామన్నారు. సిఐటియు నాయకులు అంగన్‌వాడీ ఉద్యోగులకు కనీస వేతనం 26,000 వేలు ఇవ్వాలని, పెన్షన్, ఇఎసః, ఉద్యోగ భద్రత, ప్రమాద బీమా కల్పించాలని డిమాండ్ చేశారు. సిఐటియు నాయకులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, హెల్పర్లు పాల్గొన్నారు.

## సమస్యలు తక్షణమే పరిష్కరించాలి : చంద్ర

**జూలూరుపాడు, సెప్టెంబర్ 11 - ప్రభాతవార్త:**



ఏఐటీయూసీ, సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ రాష్ట్ర జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపులో భాగంగా జూలూరుపాడులో సోమవారం సమ్మె శిబిరాన్ని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చంద్ర నరేంద్రకుమార్, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు పద్మ ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్రంలో సుమారు 70 వేల ఉద్యోగులు పనిచేస్తున్నారని, వీరంతా మహిళలు, బడుగు బలహీన వర్గాలకు చెందిన వారు 48 సంవత్సరాల నుంచి ఐసీడీఎస్‌లో పనిచేస్తూ సేవలు అందిస్తున్నారని, వీరి కనీస వేతనం పెన్షన్, ఈఎస్ఐ ఉద్యోగ భద్రత సౌకర్యాలు కల్పించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్లకు 10 లక్షలు హెల్పర్లకు రూ.5 లక్షలు చెల్లించాలని అన్నారు. గుండెపిన్ని వెంకటేశ్వర్లు, వలమల చందర్‌రావు, చాంద్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాల అమలులో అధికార పార్టీ నాయకుల జోక్యం తగదు



**ములకలపల్లి, సెప్టెంబరు 11 ప్రభాతవార్త :** ప్రభుత్వ పథకాల అమలులో అధికార పార్టీ నేతల జోక్యం తగదని సీపీఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య అన్నారు. ములకలపల్లి మండల కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయం ఎదుట జరిగిన నిరసన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. పేదల కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథఖాలను అమలుచేయడంలో అధికార పార్టీ నేతల జోక్యం ఏమిటని, దీనిద్వారా అసలైన లబ్దిదారులకు న్యాయం జరగకపోగా అనర్హులకు లబ్ధి చేకూరుతుందని కమీషన్లకు కక్కుర్తి పడి పథకాలను పక్కదోవ పట్టిస్తున్నారన్నారు. గృహలక్ష్మి పథకం అర్హులైన వారందరికీ వర్తింపచేసి రూ.5లక్షలతో ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. దళితబంధు పథకాలకు అర్హులైన లబ్దిదారుల ఎంపిక గ్రామసభల ద్వారా పారదర్శకంగా చేయాలని, పెరిగిన నిత్యావసర సరుకుల ధరలు అరికట్టాలని, ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు, నాయకులు గౌరీ నాగేశ్వరరావు, వూకంటి రవికుమార్, పొడియం వెంకటేశ్వర్లు, రావుజా, దేవేందర్, సామిని, లక్ష్మినరసయ్య, తిమ్మంపేట సర్పంచ్ గౌరి లక్ష్మి పాల్గొన్నారు.

## వినాయక మంటపానికి పందిరగుంజ పాతిన ఎంపీపీ

**చుంచుపల్లి, సెప్టెంబర్ 11 - ప్రభాతవార్త:**



మండలంలోని చుంచుపల్లి పోలీస్ స్టేషన్ పక్కన బొమ్మడి శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో వినాయ కుడి మంటపమునకు సెంట్రిక్ పనులను ఎంపీపీ బదావత్ శాంతి ప్రారంభిం చారు. పందిరిగుంజ నాటారు. ఈ కార్యమ్రంలో ఆరీఫ్‌ఖాన్, కుమారస్వామి, వెంకటేశ్వర్లు, గాంధీ, సాయి తదితరులు పాల్గొన్నారు.

## లబ్దిదారులకు చెక్కులు పంపిణీ చేసిన వైరా ఎమ్మెల్యే

**జూలూరుపాడు, సెప్టెంబర్ 11 - ప్రభాతవార్త:** సీఎం కేసీఆర్ సహాయనిధి చెక్కులను సోమవారం స్థానిక ఎమ్మెల్యే కానయంపు కార్యాలయంలో వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్ లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఏన్కూరు, జూలూరుపాడు మండలాలకు చెందిన తొమ్మిది మందికి రూ.1.83 లక్షల చెక్కులను అందజేశారు. పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం టీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. అనారోగ్యానికి గురైన వారికి మెరుగైన వైద్య సేవలు పొందేందుకు సీఎం సహాయనిధి నుంచి ఆర్థిక సాయం అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లావుడ్యా సోనీ, లకావత్ గిరిబాబు, పొన్నకంటి సతీష్‌కుమార్, చౌడం నరసింహారావు, వేల్పుల నరసింహారావు, రంగారావులు పాల్గొన్నారు.



## నేడు విద్యుత్ వినియోగదారుల లోకల్ కోర్టు

**ములకలపల్లి, సెప్టెంబరు 11 ప్రభాతవార్త :** ములకలపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ ఆవరణలో మంగళవారం విద్యుత్ టీఎస్ఎన్‌పీడీసీఎల్ వినియోగదారుల లోకల్ కోర్టు ఏర్పాటు చేయడం జరిగిందని విద్యుత్ వినియోగదారుల ఫోరం చైర్‌పర్సన్ ఎన్‌వీ.వేణుగోపాలచారి, టెక్నికల్ మెంబర్ తిరుమలరావు, ఫైనాన్స్ మెంబర్ ఆర్.చరణ్‌దాస్, ఇండిపెండెంట్ టెక్నికల్ మెంబర్ నరేందర్‌లు సోమవారం తెలిపారు. మంగళవారం ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు లోకల్ కోర్టు జరుగుతుందని, విద్యుత్ పునరుద్ధణ, కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్లు మార్చడం, వోల్టేజీ హెచ్చుతగ్గులు, డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ పెంపుదల, అదనపు లోడు క్రమబద్ధీకరణ, సర్వీసు పేరుమార్పు, వాడకం కన్నా హెచ్చు మొత్తంలో బిల్లులు, కేటగిరి మార్పు, సర్వీసు రద్దుపై తమ ఫిర్యాదులు అందించవచ్చని తెలిపారు. ఈ అవకాశాన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా మంగీలాల్‌కు ప్రశంస

**జూలూరుపాడు, సెప్టెంబర్ 11 - ప్రభాతవార్త:**



ఖమ్మం జిల్లా పార్టీ కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ చేతుల మీదుగా సోమవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మంగీలాల్ నాయక్ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఖమ్మం సంజీవరెడ్డి భవన్‌లో జరిగిన పార్టీ అధ్యక్షుల సమావేశంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నిర్వహించిన శిక్షణ శిబిరాలు పాల్గొని విజయవంతంగా శిక్షణ ముగించుకున్నందుకు ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఈ కార్యక్రమంలో మాలోత్ రాందాస్ నాయక్, వాంకుడోత్ కిషన్, బానోత్ మంగు నాయక్, అనీల్ పాల్గొన్నారు.

# బ్యాంకు అధికారులతో కలెక్టర్ సమీక్ష



కొత్తగూడెం, సెప్టెంబర్ 11 - ప్రభాతవార్త:

జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, మెజిస్ట్రేట్ ప్రియాంక ఆల ఆధ్వర్యంలో సంయుక్తంగా, వ్యవసాయశాఖ, బ్యాంకు అధికారులతో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం చేపట్టినటువంటి రుణమాఫీ పథకాన్ని వేగవంతం చేయాలని అన్నారు. జిల్లాలోని సమసనత రైతులు గత సంవత్సరం అనగా డిసెంబర్ 2018 కన్నా ముందుగా పంట రుణాలు తీసుకున్న రైతులందరికీ రుణమాఫీ వర్తించి వారి ఖాతాల్లో ఒక లక్ష రూపాయలు జమ కావాలని, అదే విధంగా ఏదేని కారణాల వల్ల రుణమాఫీ కాలేదో ఆట్టి రైతులు బ్యాంకు అధికారులు అదే విధంగా వ్యవసాయ అధికారులను సంప్రదించి దరఖాస్తు రుపేణా తెలియజేయాలని కోరారు. అర్హత ఉన్న రైతులు పంట రుణాలను రెన్యువల్ చేయాలని, పంట రుణాలు ఇవ్వాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి అభిమన్యుడు, ఎల్‌డీఎం రామిరెడ్డి, వ్యవసాయ శాఖ, బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.



# సీఎం కేసీఆర్‌తోనే సంపూర్ణ అభివృద్ధి సాధ్యం

**- అబద్దపు హామీలను నమ్మవద్దు**

**- గాలి మాటలతో కొందరు వస్తున్నారు**

**- ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే రేగా, ఎమ్మెల్సీ తాతా మధు**

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్11ః

అబద్దపు హామీలు, గాలిమాటలతో కొందరు వస్తున్నారని వారిని నమ్మవద్దని, సీఎం కేసీఆర్‌తోనే రాష్ట్రంలో సంపూర్ణ అభివృద్ధి సాధ్యమని ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు, ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బీఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు తాతా మధు అన్నారు. సోమవారం వారు మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాయలంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. 33జిల్లాల్లోని అన్ని నియోజకవర్గాలలో ప్రజల అవసరాలకు తగ్గట్లుగా సీఎం కేసీఆర్ పెద్దఎత్తున నిధులు ఇస్తున్నారని అన్నారు. దేశంలోనే నెంబర్‌వన్‌గా అన్నిరంగాల్లో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. పక్కరాష్ట్రంలో ఒకమాట, ఇక్కడ ఒకమాట కాంగ్రెస్‌పార్టీ నాయకులు చెప్పన్నారని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ రాష్ట్రం గుజరాత్‌లో కూడా ఇక్కడ ఇచ్చే ఉచిత పథకాలు లేవన్నారు. ప్రజల సమస్యలు, వారి బాగోగులపై సీఎం కేసీఆర్‌కు ఉన్న అవగాహన మరెవ్వరికీ లేదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాతనే రాష్ట్ర అభివృద్ధి జరిగిందన్నారు. రాష్ట్రంలో అన్నిరకాల అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, సీఎం కేసీఆర్ ఒక విజన్‌తో చేసిన అభివృద్ధి వలనే నేడు మనకు అవార్డులు వస్తున్నాయన్నారు. అన్నివర్గాల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రప్రభుత్వ పాలన కొనసాగిస్తున్నారన్నారు. తెలంగాణలో గెలిస్తే రూ.4వేలు పెన్షన్ ఇస్తామని చెబుతున్న కాంగ్రెస్‌పార్టీ, వారు గెలిచిన కర్నాటక రాష్ట్రంలో ఎందుకు ఇవ్వడం లేదన్నారు. రూ.200లు ఉన్న పెన్షన్‌ను రూ.2వేలు చేసింది సీఎం కేసీఆర్ అన్నారు. కాంగ్రెస్ అబద్దపు హామీలు ఎవ్వరూ నమ్మొద్దని, రాష్ట్రానికో మాట చెబుతున్నారని వారు అన్నారు. అన్నివర్గాలకు పెద్దపీటవేసిన గొప్ప ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వమని, తెలంగాణలో అనుసరిస్తున్న విధానాలనే దేశంలో పలు రాష్ట్రాలు అనుసరిస్తున్నాయన్నారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్‌పార్టీకి ప్రజలందరూ అండగా ఉండాలని వారు కోరారు. ఈ విలేకరుల సమావేశంలో జడ్పీవైస్‌చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, ఎంపీపీ కారం విజయకుమారి, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, మణుగూరు మండల, పట్టణ బీఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు ముత్యం బాబు, అడపా అప్పారావు, కోలేటి భవానీశంకర్‌లు పాల్గొన్నారు.



# తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీయే

**- కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ కో కన్వీనర్ పొంగులేటి**

కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 11 - ప్రభాతవార్త:

తెలంగాణను ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రచార కో కన్వీనర్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని బూడిదగడ్డ రెండో వార్డులో గడపగడపకు కాంగ్రెస్ పార్టీలో ఆయన ప్రచారం చేశారు. బంగారు తెలంగాణ టీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని గొప్పలు చెప్పిన కేసీఆర్ అప్పుల తెలంగాణగా మార్చినాడని, టీఆర్ఎస్ పార్టీని గెలిపిస్తే డబుల్‌బెడ్‌రూములు ఇస్తామని, పెన్షన్లు ఇస్తామని యువతకు ఉద్యోగాలు ఇస్తామని మాయమాటలు చెప్పి అధికారం వచ్చాక రాష్ట్రాన్ని కేసీఆర్ కుటుంబం దోచుకుంటుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రన్ని కేసీఆర్ కుటుంబం ప్రజల సొమ్మును దోచుకుంటుందని అన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఊకంటి గోపాలరావు, నాగా సీతారాములు, ఆళ్ల మురళి, తూము చౌదరి, నాగేంద్ర త్రివేది, లింగం పిచ్చిరెడ్డి, తాండ్ర నాగబాబు, గుగ్గ ఉమా, రావూరి వీరభద్రం, మారెడ్ల నరసింహారెడ్డి, బాల ప్రసాద్ పాసి, గుడివాడ రామలక్ష్మణ్, గౌస్, ఆయుబ్, సుంద ర్‌లాల్ కోరి, నిరంజన్ రెడ్డి, దుర్గరాశి సతీష్, మున్నా, విజయ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలి



**- జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు**

కొత్తగూడెం, సెప్టెంబర్ 11 - ప్రభాతవార్త:

ప్రశాంత వాతావరణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు అన్నారు. సోమవారం ఐడీఓసీ సమావేశ మందిరంలో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల నిర్వహణ, నిమజ్జన ఏర్పాట్లపై రెవెన్యూ, పోలీస్, పంచాయతీరాజ్, అగ్నిమాపక, విద్యుత్, మున్సిపల్ అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించడానికి పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అన్నారు. వివిధ శాఖల మధ్య సమన్వయం కోసం ముందస్తుగా గణేష్ మండలి నిర్వాహకులు పూర్తి వివరాలు అందించాలని, ఇది ఉత్సవాలను మరింత వైభవంగా నిర్వహించడానికి ఉపయోగపడుతుందని అన్నారు. జిల్లాలోని అన్ని మున్సిపాలిటీ, మండల స్థాయిలో గణేష్ ఉత్సవాల నిర్వహణపై పోలీస్, రెవెన్యూ, ఇతర శాఖల అధికారులు, ఉతనసవ కమిటీ సభ్యులు సమావేశాలు నిర్వహించాలని చెప్పారు. గణేష్‌నవరాత్రి ఉత్సవాలు మొదటి రోజు నుంచి నిమజ్జనం వరకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ప్రశాంత వాతావరణంలో అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా నిర్వహించాలని అన్నారు. ఈ సమావేశంలో డీఆర్వో రవీందర్, ఏఎస్పీ పరితోష్ పంకజ్, డీపీవో రమాకాంత్, మిషన్ భగీరథ ఈఈ తిరుమలేష్, మున్సిపల్ కమీషనర్లు, ఉత్సవ కమిటీ సభ్యులు రంగాకిరణ్, దారా రమేష్, వందనపు శ్రీధర్, వెంకటేశ్వరరావు, చింతలచెరువు శ్రీనివాసరావు, జల్లారపు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# నూతన పీఆర్ డీఈ-2 కార్యాలయం ప్రారంభం

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్11ః

మణుగూరు మండల కేంద్రంలో సోమవారం నూతన డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మణుగూరు-2 పంచాయతీరాజ్ కార్యాలయాన్ని ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు, ఎమ్మెల్సీ, ఖమ్మంజిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తాతా మధు ప్రారంభించారు.తొలుత పీఆర్ డీఈ సైదులు రెడ్డి నూతన కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. అనంతరం డీఈ సైదులు రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు,



జడ్పీటీసీ పోశం నర్సింహారావు, ఎంపీపీ కారం విజయకుమారి, సర్పంచ్ బచ్చల భారతి, ఎంపీటీసీ జి. కోటేశ్వరరావు, పీఆర్ అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మెగా జాబ్‌మేళాకు విశేష స్పందన

సుజాతనగర్, సెప్టెంబర్ 11 - ప్రభాతవార్త:





అబ్దుల్‌కలాం ఇంజనీరింగ్ కాలేజీలో డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ నిర్వహించిన మెగా జాబ్‌మేళాకు విశేష స్పందన లభించింది. కళాశాల చైర్మన్ దోసపాటి వెంకటేశ్వరరావు, సెక్రటరీ చావా లక్ష్మీనారాయణ, డీఈఈటీ జనరల్ మేనేజర్ అనీల్‌తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామీణ ప్రాంత నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు. ఈ జాబ్‌మేళాలో 25 కంపెనీల వారు పాల్గొన్నారన్నారు. ఎంపికైన వారికి పది వేల నుంచి రూ.40 వేల వరకు జీతాలు వచ్చే అవకాశం ఉందని అన్నారు. ఫార్మా మెడికల్ ఐటీ బ్యాంకింగ్ లాంటి కంపెనీల వారు జాబ్ మేళాలో పాల్గొన్నారన్నారు. జాబ్ మేళాకు 1500 మంది రిజిస్ట్రేషన్ చేసుకోగా 900 మంది అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరయ్యారని, వారి ప్రతిభ ఆధారంగా 400 మందిని ఎంపిక చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో వీ.సీతారాంప్రసాద్, రమేష్, శ్రీకాంత్, సైదయ్య, హెచ్‌వోడీలు బాబురావు, లక్‌పతి, మునీర్, వెంకటేశ్వర్లు ఉన్నారు.

# రోస్టర్ రిజిస్టర్ తనిఖీ చేసిన ఎస్సీ,ఎస్టీ ఉద్యోగస్తుల సంక్షేమ సంఘ బృందం



కొత్తగూడెం, సెప్టెంబర్ 11 - ప్రభాతవార్త:

సింగరేణి కొత్తగూడెం ప్రధాన కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో సోమవారం సింగరేణి ఎస్సీ,ఎస్టీ ఉద్యోగస్తుల సంక్షేమ సంఘం చీఫ్ లైజన్ ఆఫీసర్లు, 9 మందితో కూడిన రోస్టర్ రిజిష్టర్ల బృందం తనిఖీ చేశారు. డీజీఎం పర్సనల్ విలాస్ శ్రీనివాస్ పోద్దార్ మాట్లాడారు. సింగరేణి ఎస్సీ,ఎస్టీ ఉద్యోగస్తుల సంక్షేమ సంఘం చీఫ్ లైజన్ ఆఫీసర్లు, 9 మంది సభ్యుల బృందం రోస్టర్ తనిఖీపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ లైజన్ ఆఫీసర్, మణుగూరు జీఎం దుర్గం రాంచందర్, ఎస్సీ,ఎస్టీ ఉద్యోగస్తుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు రాజేశ్వర్, జనరల్ సెక్రటరీ ఆంతోటి నాగేశ్వరరావు, డీజీఎం పర్సనల్ శ్రీనివాస్, డీవైజీఎం తిరుపతి, కలవల చంద్రశేఖరనరావు, మాలకొండయ్య, డీవైపీఎం గట్టు స్వామి, ఎస్టీ లైజన్ ఆఫీసర్లు వెంకటేశ్వరరావు, శ్రీనివాస్, రమేష్‌కుమార్, కే.కృష్ణలు పాల్గొన్నారు.

# ఖమ్మం వాసి డాక్టర్ జావీద్‌కు గిన్నీస్ వరల్డ్ రికార్డు

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:
ఖమ్మం వాసి డాక్టర్ జావీద్‌కు గిన్నిస్ రికార్డు దక్కింది. ఈఎస్ఎన్ పబ్లికేషన్స్, లండన్ స్కూల్ ఆఫ్ స్కిల్ డెవలప్మెంట్ కలిసి ప్రయత్నించి రాసిన పుస్తకానికి డాక్టర్ జావీద్ ఎడిటర్‌గా ఉన్నారు. 19.4 ఫీట్ ఎత్తు, 100100 పేజీల వరల్డ్ 2023 అనే శీర్షకతో పుస్తకాన్ని రాసినందుకు గాను ఈ గిన్నిస్ వరల్డ్ రికార్డు దక్కింది. ఈ రికార్డుకి ప్రయత్నం చెన్నైలోని హోటల్ తుర్యాలో జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా కమిషనర్ ఆఫ్ గ్రేటర్ చెన్నై కార్పొరేషన్ డాక్టర్ రాధాకృష్ణన్ ఐఏఎస్ ఇంకా మిస్టర్స్ వరల్డ్ డాక్టర్ పారిన్ సోమని అతిథిగా పాల్గొన్నారు. గిన్నిస్ వరల్డ్ రికార్డు మాత్రమే కాకుండా డాక్టర్ జావీద్‌కు మరెన్నో మైలురాయిలు ఉన్నాయి. డాక్టర్ జావీద్‌కు 11 అంతర్జాతీయ అవార్డులు పరిశోధన రంగంలో ఉన్నాయి. ఖమ్మంకి చెందిన డాక్టర్ జావీద్ 60కి పైగా రీసెర్చ్ ఆర్టికల్స్ రాశారు. ఇవి వివిధ అంతర్జాతీయ జర్నల్స్‌లో ప్రచురితం అయ్యాయి. అంతర్జాతీయంగ మలేషియా, థాయిలాండ్, దుబాయ్, నేపాల్, ఇండోనేషియా వంటి దేశాల్లో తన సాంకేతిక ప్రసంగాలతో విద్యార్థులతో పాటు వివిధ కళాశాలలో పని చేస్తున్న ప్రొఫెస్సార్స్‌కి ఆధునిక సాంకేతికతలు




అయిన ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్, రోబోటిక్స్, డీప్ లెర్నింగ్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ వంటి అంశాలపై శిక్షణ ఇచ్చి వారి నైపుణ్యాలను పెంచారు. ఎలక్ట్రానిక్స్‌లో పరిశోధనలు చేస్తున్న ఈ యువ సైంటిస్ట్ 9 పేటెంట్స్‌ను తన సాంకేతిక ఆలోచనలతో తన జాబితాలో వేసుకున్నారు. డాక్టర్ జావీద్ అగ్రికల్చర్ హబ్‌ని స్థాపించి రైతులకు టెక్నాలజీతో వ్యవసాయం ఎలా ముందుకు తీసుకు వెళ్లాలో అని శిక్షణ ఉచితంగా అందిస్తున్నారు. ఈ సంస్థ ఎలక్ట్రానిక్ యంత్రాలను రైతులకు ఉచితంగా అందజేసి పంట దిగుబడి ఎక్కువగా ఉండేలా చూసి వారికి ఉపయోగపడుతుంది. ఈ అగ్రికల్చర్ హబ్, మన రైతే రాజు వెల్ఫేర్ సొసైటీకి సుబ ఆర్గనైజషన్ డాక్టర్ జావీద్ ఒక ఇండిపెండెంట్ స్కాలర్, మోటివేషనల్ స్పీకర్, రైటర్, ఇంజనీరింగ్ విద్యార్థులకు ఉపయోగపడే 4 పుస్తకాలను కూడా రచించి విద్యార్థులకు మార్గం సుగమనం చేశారు. డాక్టర్ జావీద్ ఎలక్ట్రానిక్స్ రంగంలో చేస్తున్న సేవను, దాని ద్వారా ఆ యంత్రాలను రైతులకు ఉపయోగపడేలా చేస్తున్నందుకు కాలిఫోర్నియా పబ్లిక్ యూనివర్సిటీ ఈయనకు గౌరవ డాక్టరేట్‌ను అందిచింది. డాక్టర్ జావీద్ తన అకాడమిక్ డాక్టరేట్‌ను మేవార్ యూనివర్సిటీ నుంచి 2020లో పొందారు. డాక్టర్ జావీద్ తల్లిదండ్రులు జయనగర్ బల్లేపల్లిలో నివాసం ఉంటున్నారు. తండ్రి ఎండి.గౌస్ ప్రొద్దుటూరు చింతకాని మండలం ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయునిగా పని చేస్తున్నారు. కాగా తల్లి గృహిణి. ప్రస్తుతం డాక్టర్ జావీద్ వైద్య రంగానికి సంబంధించిన ఎంఆర్ఐ, సీటీ చిత్రాలను ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ ద్వారా ప్రాసెస్ చేసి ముందుగానే ఎలాంటి వ్యాధుల అయినా పసిగట్టే విధంగా పరిశోధనలు చేస్తున్నారు. తాను చేసి ఈ పరిశోధనలు ఎలక్ట్రానిక్స్ అండ్ కంప్యూటర్ సైన్స్ రంగంలో విజయం సాధించి మెడికల్ రంగానికి, వైద్యులు సులువుగా చికిత్స చేసేందుకు దోహద పడాలని అందరు కోరుకుంటున్నారు.




## యువజన కాంగ్రెస్ ఖమ్మం అసెంబ్లీ అధ్యక్షులుగా కొండూరి హృదయ్ కిరణ్ నియామకం

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:
ఖమ్మం జిలా అసెంబ్లీ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికై యువజన కాంగ్రెస్ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్న ఖమ్మం మామిళ్ళగూడెంకు చెందిన కొండూరి హృదయ్ కిరణ్‌ను రాష్ట్ర ఇంచార్జ సురభి ద్వివేది ఆదేశం మేరకు జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యడ్లపల్లి సంతోష్ సోమవారం అసెంబ్లీ అధ్యక్షులుగా ప్రమోట్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది.




ఈ సందర్భంగా నూతన ఖమ్మం అసెంబ్లీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్నికైన కొండూరి హృదయ్ కిరణ్ మాట్లాడుతూ.. నాకు ఈ అవకాశం ఇచ్చిన రాష్ట్ర, జిల్లా అధ్యక్షులు శివసేన రెడ్డికి, యడ్లపల్లి సంతోష్‌కి మృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఖమ్మం అసెంబ్లీ పరిధిలో యూత్ కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.



## రెజోనెన్స్ విద్యార్థికి 'గవర్నర్ ప్రశంస

ఖమ్మం విద్యా విభాగం, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త ః
రెబోనెన్స్ శ్రీనివాసనగర్‌కు చెందిన బి యశ్వంత్ 6వ తరగతి విద్యార్థి రాజభవన్ వారు నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో బహుమతిని సాధించి గవర్నర్ ప్రశంసలు అందుకున్నారు. ఆర్థిక అసమానతలను నివారించటంలో నూతన విద్యావిధానం పాత్ర అనే అంశంపై రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులకు నిర్వహించిన రాజభవన్ వారు నిర్వహించిన పోటీలలో రెజోనెన్స్ శ్రీనివాసనగర్ విద్యారిదన అత్యుత్తమ ప్రతిభను కనపరచి బహుమతిని సాధించారు. ప్రారంభించిన మొదటి సంవత్సరంలోనే రెజోనెన్స్ శ్రీనివాసనగర్ విద్యార్థి రాష్ట్ర స్తాయిలో అత్యుత్తమ ప్రతిభను కనబరిచినందుకు డైరెక్టర్లు ఆర్వీ నాగేంద్రకుమార్ నీలిమా అభినందించారు. చదువుతో పాటే వివిద అంశాలపై తగు శిక్షనను ఇచ్చి అన్ని రంగాలలో ముందుండే విధంగా రెజోనెన్స్ స్కూల్ శ్రీనివాసగనర్‌లో అవలంబిస్తున్న విధానాలు, ప్రణాళికల మూలంగానే ఇది సాధ్యమైందని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా బహుమతి గెలుచుకున్న యశ్వంత్‌ను అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, ప్రిన్సిపల్ సంధ్యా, ఇతర అధ్యాపకులు అభినందించారు.




# అర్జీదారుల సమస్యలకు సత్వర పరిష్కారం



గ్రీవెన్స్‌డేకు అనూహ్య స్పందన

### జిల్లా కలెక్టర్ విపీ గౌతమ్

ఖమ్మం, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త ః
ఆర్జీదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు సత్వర చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్ అధికారులను ఆదేశించారు. సోమవారం నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో గ్రీవెన్స్ డేలో అర్జీదారుల నుండి ధరఖాస్తులు స్వీకరించి తగు చర్య నిమిత్తం సంబందిత శాఖల అధికారులను ఆదేశించారు. వైరా మండలం కొండ వనమాల గ్రామంకు చెందిన దుంపల నిరోష తనకు 14సంవత్సరముల నుండి ఫిడ్స్ రావడం పనికి వెల్లిన చోట పడిపోవడం జరుగుతున్నదని, తాను సదరం క్యాంపుకు వెళ్ళడం జరిగిందని, పర్టిపికేట్ జారీ చేయబడలేదని సమర్పించిన ధరఖాస్తును తల్లాడ మండలం వెంగన్నపేట గ్రామంకు చెందిన బోడ వెంకటేష్ తన చిన్నతనంలోనే తల్లిదండ్రులు చనిపోయినారని, మతిస్థిమితం లేకుండా జీవితం గడుపుచున్నారని సదరం క్యాంపులో వందశాతం వైకల్యంతో సదరం సర్టిపికెట్ ఇవ్వడం జరిగిందని, అట్టి సర్టిఫికెట్ రెన్యువల్ నిమిత్తం మీ సేవా సెంటర్‌కు వెలితే రిజెక్టు అవుతున్నదని అట్టి సర్టిఫికెట్‌ను రెన్యువల్ చేయించి పించను మంజూరు చేయగలరని సమర్పించిన ధరఖాస్తులను జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి సూపరింటెండెంట్నుఉ ఆదేశించారు. సింగరేణి మండలం ఉసిరికాయలపల్లి గ్రామ భూనిర్వాసితులు తాము సింగరేణి ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టు నిమిత్తం సర్వే నెంబ 548/142, 548/95 కోల్పోయి ఉన్నామని అట్టి భూమికి సంబంధించి ల్యాండ్ లూసర్ పర్టిపికెట్ ఇప్పించగలరని సమర్పించిన ధరఖ్తును తగు చర్య నిమిత్తం రెవిన్యూ డివిజనల్ అధికారిణి ఆదేశించారు. ఏన్కూరుమండల రాజలింగాల గ్రామంకు చెందిన బండి యాదగిరి తనకు ఫించను మంజూరు అయినదని అట్టి ఫించను తన ఖాతాలో జమ ఆదుకోవాలని సమర్పించిన ధరఖాస్తును తగు చర్య నిమిత్తం జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ డీపీఎంను, మండల అబివృద్ది అధికారిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి మదుసూదన్‌నాయక్, జిల్లా గ్రామీణాభివృద్ది అధికారి విద్యాచందన, జిల్లా స్దాయి అధికారలు తదితరులు గ్రీవెన్స్ డేలో పాల్గొన్నారు.

## తంజావూరు విజయలక్ష్మి పార్థివ దేహానికి నివాళులు అర్పించిన వడ్డెబోయిన

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:
ఖమ్మం నియోజకవర్గం రోటరీ నరికి చెందిన మాజీ కౌన్సిలర్ విజయలక్ష్మి అనారోగ్యంతో మరణించడం పట్ల మాజీ కార్పొరేటర్ రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు వడ్డెబోయిన నరసింహారావు రోటరీ నగరంలోని వారి స్వగృహంలో పార్థివదేహానికి



పూలమాలలు వేసి, కాంగ్రెస్ జెండా కప్పి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వడ్డబోయిన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలో సేవాదళ్, మహిళా కాంగ్రెస్‌లో పదవులు చేపట్టి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసిన విజయలక్ష్మి అకాల మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని ఆవేదన వ్యక్తం చేశారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా ప్రార్థించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## సిరి చైతన్యలో తెలంగాణ భాషాదినోత్సవం వేడుక

ఖమ్మం విద్యావిభాగం, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త ః
త్రీ టౌన్ గుట్టలబజార్‌లో గల సిరి చైతన్య జూనియర్ కళాశాలలో ఘనంగా తెలంగాన భాషా దినోత్స వాన్నిజరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సోమయ్య అద్యక్షతన జరిగిన కార్యక్రమంలో



ప్రముఖ కవి ప్రసేన్ మాట్లాడుతూ... ప్రతి విద్యార్థి తెలంగాణ యాస, భాషలను రక్షించుకోవాలని తెలుగు భాష మీద అభిమానం పెంచుకోవాలని కోరారు. మరో కవి సుభాషిణి మాట్లాడుతూ... కాళోజి నారాయణరావు ఆశయాలను పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల తెలుగు అధ్యాపకులు ఎం రవీందర్, అధ్యాపకులు శ్రీనివాస్, రామారావు, రమేష్, శ్రీలత, రాణి తదితరులు పాల్గొన్నారు.




# ప్రభుత్వ విప్ రేగాను సన్మానించిన ఎమ్మెల్సీ తాతా మధు

**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్11:** మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు పినపాక బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఇటీవల సీఎం కేసీఆర్ ప్రకటించిడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధు ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సనినఆమనించారు. జడ్పీవైస్ ఛైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, భద్రాచలం బీఆర్ఎస్ అభ్యర్థి



డాక్టర్ తెల్లం వెంకట్రావు, పార్టీ ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో చేరికలు

**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్11:**



మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భూర్గంపాడు మండలం పట్టినగర్ గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు, ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి వారు గులాబీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. జడ్పీవైస్ ఛైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, మణుగూరు, అశ్వాపురం, భూర్గంపాడు మండలాల బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పినపాక బీజేపీ ఎమ్మెల్యే టికెట్‌కు ధరఖాస్తు చేసుకున్న ఈసాల, కుంజా

**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్11:**



భారతీయ జనతా పార్టీ మణుగూరుకు చెందిన రాష్ట్ర గిరిన మోర్చా అధికార ప్రతినిధి ఈసాల వెంకటేశ్వర్లు, మణుగూరు మండల బీజేపీ అధ్యక్షులు కుంజా రామకృష్ణలు పినపాక నియోజకవర్గం బీజేపీ ఎమ్మెల్యే టికెట్‌కు బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ధరఖాస్తు చేసుకున్నట్లు సోమవారం తెలిపారు.

## అంగన్‌వాడి ఉద్యోగుల సమ్మెకు కాంగ్రెస్ నాయకుల మద్దతు

**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్11:**



అంగన్‌వాడి ఉద్యోగుల న్యాయమైన డిమాండ్స్ వెంటనే పరిష్కరించాలని మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పీరినాకి నవీన్ అన్నారు. ఆయన సోమవారం మణుగూరు మండల కేంద్రంలో అంగన్‌వాడి ఉద్యోగుల నిరవధిక సమ్మె శిభిరాన్ని సందర్శించి కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు శివసైదులు, కొత్తపల్లి సత్యనారాయణ, షేక్‌లతీఫ్, ఆవుల సర్వేశ్వరరావు, కుర్రి చలపతిరావు, ముక్కెర మధు, శివ తదితరులు పాల్గొన్నారు.

## 15న సాయుధ పోరాట వారోత్సవాలు

**- సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.అయోధ్యాచారి**

**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్11:**



ఈ నెల 15న తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు ఘనంగా నిర్వహించాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు బొల్లోజు అయోధ్యాచారి అన్నారు. ఆయన సోమవారం మణుగూరు సీపీఐ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మండల, పట్టణ కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. పినపాక నియోజకవర్గంలోని సీపీఐ కార్యకర్తలు పెద్దఎత్తున ఈ నెల 15న మణుగూరు సీపీఐ కార్యాలయానికి ఉదయం 10గంటల కల్లా తరలిరావాలని అన్నారు. ఈ నెల 11నుంచి 17వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ సాయుధపోరాట వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రభుత్వం దీన్ని అధికారికంగా ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మున్నా లక్ష్మికుమారి, జంగం మోహన్‌రావు, వై.రాంగోపాల్, దుర్గ్యాల సుధాకర్, తోటరమేష్, అక్కి నర్సింహారావు, సోందె కుటుంబరావు, పాయం లక్ష్మయ్య, వీరాస్వామి, రాజబాబు, ఎస్వీ.నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## డెంగ్యూ నివారణకు సత్వర చర్యలు చేపట్టాలి

**- జిల్లా కలెక్టర్‌కు గ్రీవెన్స్‌లో ఐఎఫ్‌టీయూ వినతి**

**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్11:**



పినపాక నియోజకవర్గంలోని మణుగూరు, అశ్వాపురం, పినపాక మండలాల్లో మృత్యుఘటికలు మోగిస్తున్న డెంగ్యూ నివారణకు సత్వర చర్యలు చేపట్టాలని సోమవారం గ్రీవెన్స్‌డే సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఐఎఫ్‌టీయూ, న్యూడెమోక్రసీ నాయకులు కలెక్టర్ ప్రియాక అలాకు వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. ఐఎఫ్‌టీయూ నాయకులు నాసర్‌పాష, పెదగోని ఆదిలక్ష్మి, సాదనపల్లి రవి, ధనలక్ష్మి, కమలమ్మ, పుల్లక్క, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు అరెస్ట్ అప్రజాస్వామికం

**ప్రభాతవార్త పినపాక 11**



ఎపి మాజీ సిఎం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్ట్ అప్రజాస్వామికమని, రాజకీయ కక్షేనని బిఆర్ఎస్ అధికార ప్రతినిధి కోలేటి భవాని శంకర్ అన్నారు. సోమవారం ఇ బయ్యారంలో క్రాస్‌రోడ్డులో పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నాలుగు దశాబ్దాల సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన నాయకుడు చంద్రబాబు అని, రాజకీయ కక్షతోనే ఆయనను ఇరికించడం ప్రజాస్వామ్యబద్ధం కాదన్నారు. ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు, మేధావులు ఖండిస్తున్నారని అన్నారు.

## చిన్ననాటి స్నేహితుల పిల్లలకు ఆర్థికసాయం



**అశ్వాపురం, సెప్టెంబర్11, ప్రభాతవార్త.** అశ్వాపురంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదివిన 1992-93బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఇటీవల సమ్మేళనం నిర్వహించి తమ బ్యాచ్‌లో పేదరికంలోవున్న, ఆపదలోవున్న మిత్రులను వారి పిల్లలను ఆదుకోవాలని తీర్మానం చేశారు. అందులో భాగంగా సోమవారం జగ్గారం గ్రామంలో యర్కోస్ వ్యాధితో బాధపడుతూ ఖమ్మంలో చికిత్స పొందుతున్న వంకాయల రాములు కుమారుడు ఆదిత్యకు 25వేల రూపాయలు, ఇంటర్ మొదటిసంవత్సరం సిలివేరు వెంకటేశ్వర్లు కూతురుకు 10వేల రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గరికపాటి అంజన్‌రావు, కొర్లకుంట శ్రీనివాసరావు, కల్వచర్ల రవి, సంద్ర సతీష్, కడారి రాంబాబు, తాడుబోయిన వెంకటేశ్వర్లు, జగన్‌మోహన్‌రెడ్డి, పళ్ళ మట్టారెడ్డి, చిలకా రాంబాబు, నల్లపాటి నాగేశ్వరరావు, కైలాసం రాము, రామడుగు రామాచారి, యార్లగడ్డ చందు, దొండేటి బోస్, రామలింగం తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే అవార్డుకు ఎంపికైన షెహనాజ్ బేగం

**అశ్వాపురం, సెప్టెంబర్11, ప్రభాతవార్త.** 2023సంవత్సరం సావిత్రిబాయి పూలే జాతీయ అవార్డుకు మంచికంటినగర్‌లో ఆరీఫా అండ్ రోష్ని వృద్ధాశ్రమం నిర్వహిస్తున్న షెహనాజ్ బేగం మహరాజ్ ఎంపికైనట్లు బహుజన సాహిత్య అకాడమి జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ అవార్డు ఆహ్వానపత్రాన్ని ఆమెకు అందజేశారు. సోమవారం హైదరాబాద్‌లోని బహుజన సాహిత్య అకాడమి జాతీయ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో నల్లా రాధాకృష్ణ మాట్లాడుతూ ఎస్టీ, ఎస్సీ, బీసీ, మైనారిటీల సాహిత్యాన్ని ముందుకు తీసుకుపోవడం కోసం బహుజన సాహిత్య అకాడమి ఆధ్వర్యంలో ప్రతిసంవత్సరం ప్రజా ఉద్యమకారులకు, సంఘసేవకులకు, రచయితలకు, కవులకు మరియు స్వచ్ఛంద సంస్థలకు ఈ అవార్డును అందజేస్తున్నట్లు తెలిపారు. అక్టోబర్ 15న దేశ రాజధాని న్యూఢిల్లీలో జరిగే అఖిల భారత బహుజన రైటర్స్ 4వ కాన్ఫరెన్స్‌లో అవార్డును అందజేస్తారని తెలిపారు. ఈ కార ్యక్రమంలో బహుజన సాహిత్య అకాడమి రాష్ట్ర అధ్యక్షు, కార్యదర్శులు ఎం.ఎం. గౌతమ్, కనుకుంట్ల విజయ్‌కుమార్, అవార్డు సెలక్షన్ కమిటి భద్రాద్రికొత్తగూడెం జిల్లా కమిటి చైర్మన్ మందాడి సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.



# సమన్వయంతో బిఆర్ఎస్ గెలుపు కోసం పనిచేద్దాం : వద్దిరాజు

### -హరిప్రియను గెలిపించి కేసీఆర్‌కు గిఫ్టుగా ఇద్దాం-ఎంపీ రవిచంద్రకు ఘన స్వాగతం పలికి బిఆర్ఎస్ శ్రేణులు

ఇల్లందు,అర్బన్,సెప్టెంబర్ ప్రభాతవార్త10: పార్టీలో ఎన్ని సమస్యలు ఉన్న పక్కన పెట్టి పార్టీ గెలుపుకోసం పనిచేసేవాడే నిజమైన కార్యకర్త అని ఎంపీ,ఇల్లందు నియోజకవర్గ ఇంచార్జీ వద్దిరాజు రవిచంద్ర కార్యకర్తలకు, నాయకులకు సూచించారు.ఇల్లందు బాధ్యతలు చేపట్టిన మొద్దటిసారి ఇల్లందుకు రాగా అయనకు ఎమ్మెల్యే హరిప్రియ,ఎంపీకవితల అధ్వర్యంలో ఘనస్వాగతం పలికారు.అంతకుముందు హనుమాన్ గుడిలో పూజలు నిర్వహించారు.





డీఎస్‌పీ కార్యాలయం నుంచి మొదలైన ర్యాలీగోవింద్‌సెంటర్,కొత్తబస్టాండ్,బుగ్గవాగు,పాతబస్టాండ్,జగదాంబ సెంటర్ మీదుగా క్యాంపు కార్యాలయానికి చేరకుంది.ఈ ర్యాలీలో పాల్గొన్న రాజ్యసభసభ్యుడు రవిచంద్రకు పూలమాలలు, బాణాసంచ,లంబాడి సాంప్రదాయ నృత్యాలతో ఘన స్వాగతం పలికారు.అనంతరం క్యాంపు కార్యాలయంలో జరిగినవిలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ,అన్ని వర్గాల ప్రజలకుక ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలను అందిస్తున్నడన్నారు.ఇవి ఏమి కనిపించని ప్రతిపక్షాలు బిఆర్ఎస్,ముఖ్యమంత్రి కేసీఆర్‌నే విమర్శించటే పనిగా పెట్టుకున్నరన్నారు.ఎవరు ఎన్ని మాయమాటు పెట్టి చెప్పిన వాటి తిప్పికోట్టి బిఆర్ఎస్‌ను మరోసారి అధికారంలోకి తీసుకోని రావాలన్నారు.ఇందుకోసం కార్యకర్తలు సమిష్టిగా పని చేయాల్సిన అవసరం ఉందన్నారు.ఈ సమావేశంలో జిల్లాగ్రంథాలయ చైర్మన్ రాజేందర్,ఐదు మండడాల ప్రజాప్రతినిధులు,



జెడ్పీటీసీ ఉమాదేవి,వార్డుకౌన్సి లర్లు, మాజీ ఏఎంసీ చైర్మన్ హరిసింగ్,బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## పార్టీలో కష్టపడి పనిచేసే వారికే పదవులు ఇవ్వండి: రాయల

కామేపల్లి, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసే వారికే పార్టీ పెద్దలు పదవులను ఇవ్వాలని మండల కాంగ్రెస్ నాయకులు, కామేపల్లి ఉపసర్పంచ్ రాయల లక్ష్మయ్య సోమవారం కోరారు.ప్రజలను అంటిపెట్టుకొని వారి సమస్యల పరిష్కారానికై అనునిత్యం కృషి చేస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను అడుగడుగునా ఎండగడుతూ పార్టీ బలోపేతానికి, రాబోయే ఎన్నికల్లో విజయ సాధనకై సైనికులా రేయింబవల్లు పనిచేస్తున్న వారిని గుర్తించి తగిన పదవులకు నియమించాలని కోరారు. పదవుల నియామక విషయంలో కూడా సీనియార్టీని పరిగణలోకి తీసుకోవాలని అన్నారు.ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి అనుచరుడు మువ్వాకు అనతికాలంలోనే కీలకమైన పదవిని కట్టబెట్టడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు.ఇకపై ఇలాంటి పరిస్థితులు పార్టీలో పునరావృత్తం కాకుండా పార్టీ అదిష్టాన వర్గం అన్ని చర్యలు తీసుకోవాలని, పార్టీ నాయకులు, కార్యకర్తల అభీష్టం మేరకు నియామకాలను చేపట్టి రానున్న ఎన్నికల్లో హస్తం విజయఢంకా మోగించేందుకు కృషి చేయాలని కోరారు.రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని పునరుద్ఘాటించారు.అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం రాక కోసం వెయ్యి కళ్ళతో ఎదురుచూస్తున్నారని, అభివృద్ధి సంక్షేమము, ప్రజలకు సుపరిపాలన కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు.

## బీజెపి పట్ల ప్రజల ఆదరణ



కామేపల్లి, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త : ప్రధాని నరేంద్రమోడీ హాయాంలో చారిత్రాత్మకమైన అభివృద్ధి జరుగుతుందని బీజేపీ రాష్ట్ర,ఇల్లందు నియోజకవర్గ నాయకులు బట్టు నాగేశ్వరరావు అన్నారు.చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలే తిరిగి పార్టీ విజయానికి నాంది పలుకుతాయని సోమవారం ఆయన స్పష్టం చేశారు.బీజేపీ ప్రభుత్వం తిరిగి రాకకై అన్ని వర్గాల ప్రజలు కూడా ఆదరణ కనపరుస్తున్నట్లు వివరించారు. బీజేపీ అధిష్టానం నిర్ణయమే తమ శిరోధార్యమన్నారు.ఇల్లందు నియోజకవర్గంలో పార్టీ టికెట్ ఎవ్వరికి ఇచ్చిన వారి గెలుపు కోసం పని చేస్తామన్నారు.ఈ సమావేశంలో మాజీ ఎంపీ గరికపాటి మోహన్‌రావు, మాజీ మంత్రి డి.రవీంద్రనాయక్, జిల్లా ఉపాధ్యక్షులు సోమసుందర్, నియోజకవర్గ కన్వీనర్ బి.గోపికృష్ణలు పాల్గొన్నట్లు తెలిపారు.నియోజకవర్గ పరిధిలోని గ్రామాల నుండి వివిధ పార్టీలకు చెంది 500లమంది తమ నాయకత్వంలో భట్టు వెంకన్న సారధ్యంలో బీజేపీలో చేరినట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ చాడ సురేస్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు ఊకే అబ్బయ్య, కుంజా సత్యవతి, రాష్ట్ర ,జిల్లా ,మండల నాయకులు తదితరులు పాల్గొన్నారని కామేపల్లి మండలం గరిదేపల్లి గ్రామానికి చెందని భట్టు నాగేశ్వరరావు, భట్టు వెంకన్నలు వెల్లడించారు.

## ఖేలో ఇండియా ఉమెన్ లీగ్‌లో సుదిమళ్ల విద్యార్థినుల ప్రతిభ



ఇల్లెందు రూరల్, సెప్టెంబర్ 11 - ప్రభాతవార్త: ఇల్లెందు మండలం సుదిమళ్ల గిరిజన సంక్షేమ పాఠశాలలో ఖేలో ఇండియా ఉమెన్స్ లింక్ జిల్లా స్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో విద్యార్థినులు ప్రతిభ కనపర్చారు. ఐదుగురు స్వర్ణ పతకాలు, ఐదుగురు రజిత పతకాలు, ఇద్దరు కాంస్య పతకాలు సాధించారు. వీరిని ప్రిన్సిపాల్ అరుణకుమారి అభినందించారు.

## కామేపల్లిలో ప్రజారోగ్యంపై ప్రత్యేక దృష్టి

కామేపల్లి, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త :





కామేపల్లి పంచాయితీలో ప్రజారోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు ఇన్‌చార్జీ సర్పంచ్ అజ్మీర అర్జున్, ఇన్‌చార్జీ ఉప సర్పంచ్ రాయల లక్ష్మణరావు, పంచాయితీ కార్యదర్శి పెండ్రా అనిల్‌కుమార్‌లు స్పష్టం చేశారు.సోమవారం పంచాయితీ పరిధిలోని గోపాలపురం, పెద్దలచ్చతండా, కొత్రతండా, కామేపల్లి గ్రామాలలో ముమ్మరంగా సిబ్బందిచే పారిశుధ్య పనులు నిర్వహించారు.అందులో భాగంగా దోమలు,లార్వాల నియంత్రణకు మురికినీటి గుంటల్లో తీమోఫాస్‌ను స్ప్రే చేశారు.ఫాగింగ్ కూడా నిర్వహించారు.రహదారులకు ఇరువైపులా ఉన్న చెత్తను పంచాయితీ ట్రాక్టర్ ద్వారా డంపింగ్ యార్డుకు తరలించారు.అంగన్వాడీ కేంద్రాల పరిసరాలను పరిశుభ్రపరిచారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... వర్షాకాలం దృష్ట్యా ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, కాచి వడ్లార్చిన నీటిని, తాజా ఆహార పదార్థాలను తీసుకోవాలని కోరారు. రాత్రివేళల్లో నిద్రించే సమయంలో దోమతెరలు గానీ, దుప్పటిగాని వాడాలని కోరారు.మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుందని స్పష్టం చేశారు. ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడం వలన వ్యాధులు దరి చేరవన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ సిబ్బంది శీలపాక శేషయ్య, పెరుగు శ్రీను, కన్నెబోయిన హన్మంతరావు, అజ్మీర రమేష్ నాయక్, అజ్మీరా నవీన్, అజ్మీర భక్షియ తదితరులు పాల్గొన్నారు.




## సీఎస్‌సీడబ్ల్యూయు రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శులు యాకుబ్‌షావళి,రమేష్‌లు ఎన్నిక





ఇల్లందు,అర్బన్, సెప్టెంబర్, ప్రభాతవార్త11: ఇఫ్టూ అనుబంధ సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వ ర్క ర్స్ యూ ని య న్ నూతన రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శులనకు ఎన్నుకున్నారు.అధ్యక్షుడిగా యాకుబ్ షావళి,ప్రధాన కార్యదర్శిగా తోకల రమేష్ (గోధావరిఖని)లు ఎన్నికయ్యారు.ఉపాధ్యాడిగా మధుసూధన్‌రెడ్డి(మణుగూరు)కే వెంటబయ్ ఇల్లందు, చంద్రశేకర్, నతీష్, కోశాధికారిగా పుల్లయ్య(సత్తుపల్లి)వీరితోపాటు 16 మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగ వారు మాట్లడుతూ, కాంట్రాక్టు కార్మికల పట్ల సింగరేణి యాజమాన్యం వ్యవహరిస్తున్న తీరును నిరసిస్తు ఈ నెల 20నుంచి దశల వారి ఆందోళన చేయనున్నట్లు తెలిపారు.

## యన్టీఆర్ కు పాలాభిషేకం చేసిన అభిమానులు



దమ్మ పేటరూరల్,సెప్టెంబర్ 11 ప్రభాతవార్త : 40 సంవత్సరాల రాజకీయానుభవం కలిగి పలుమార్లు ముఖ్యమంత్రిగా ప్రజలకు సేవలు అందించిన తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా మండల పరిధిలోని పట్వారిగూడెం గ్రామంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టిడిపి వ్యవస్థాపక అధ్యక్షుడు ,దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహానికి పాలాభిషేకం చేసి టిడిపిని పట్టిన మలినాన్ని శుభ్రపరిచారు. అభిమానులు మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ లో జగన్ తన రాజకీయ స్వార్ధం కోసమే చంద్రబాబుని అక్రమంగా అరెస్ట్ చేశారన్నారు. దేశ విదేశాలలో ప్రఖ్యాతిగాంచిన అపర మేధావులలో ఒకరిగా పేరున్న చంద్రబాబుని కేవలం ఏపి ప్రభుత్వం ఒక్కటే దోషిగా వక్రీకరిస్తుందన్నారు. చంద్రబాబు అరెస్ట్ కు నిరసనగా మండలపల్లి క్రాస్ రోడ్ వద్ద దాదాపుగా రెండు గంటల సేపు నిరసన వ్యక్తం చేశారు. నియోజక వర్గ టిడిపి నాయకులు కట్రం స్వామి దొర ఆధ్వర్యంలో జనసేన మద్దతుతో కార్యక్రమం చేపట్టారు. రోడ్డుకు ఇరు ప్రక్కల భారీగా వాహనాలు నిలిపివేశారు. జనసేన పార్టీ కార్యకర్తలు నాయకులు, టిడిపి శ్రేణులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సుధాకర్‌రెడ్డిని అభినందించిన కాంగ్రెస్ అధిష్టానం

ఎర్రుపాలెం ప్రభాతవార్త: ఈ నెల 9న హైదరాబాద్‌లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నిర్వహించిన శిక్షణ శిబిరంలో పాల్గొని విజయవంతంగా శిక్షణ ముగించుకున్న సందర్భంగా ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డిని అధిష్టాన నాయకులు అభినందించారు. గత 11 సంవత్సరాలు నుండి ముందు ఉండి నడిపిస్తూ మండలంలో మెజార్టీని తీసుకొస్తున్న సందర్భంగా అభినందిస్తూ సోమవారం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ ఆఫీసులో జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గ ప్రసాద్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకుంటున్న వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి ఈ సందర్భంగా ఏఐసీసీ ఇన్చార్జీ తెలంగాణ, మాణిక్ రావు ఠాక్రేకి, టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డికి, తెలంగాణ సీఎల్పి లీడర్ మధిర శాసనసభ్యులు భట్టి విక్రమార్క మల్లుకి, ట్రైనింగ్ కమిటీ చైర్మన్ పొన్నం ప్రభాకర్‌కి, జిల్లా అధ్యక్షులు దుర్గాప్రసాద్‌కి, మండల కాంగ్రెస్ పక్షాన, మండల ప్రజల పక్షాన, అభినందనలు తెలిపారు.

---------

## అంగన్‌వాడీ కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలి



దమ్మపేట, సెప్టెంబర్ 11 (ప్రభాతవార్త): అంగన్‌వాడీ కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలని ఎఐటియుసి నాయకులు యార్లగడ్డ భాస్కర్‌రావు డిమాండ్ చేశారు. పలు డిమాండ్ల సాధనకై ఎఐటియుసి, సిఐటియు అనుబంధ అంగన్‌వాడీ కార్యకర్తలు రాష్ట్ర జెఎసి పిలుపు మరకు స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరవధిక సమ్మె చేపట్టారు. సమ్మె శిబిరం వద్ద యార్లగడ్డ మాట్లాడుతూ అంగన్‌వాడీ కార్యకర్తలను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని, ప్రమాదబీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు దొడ్డ లక్ష్మీనారాయణ, మోరంపూడి శ్రీనివాసరావు, తంగెళ్ళమూడి శివకృష్ణ, సంకుపాక దర్మ, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ ధర్నాకు తరలిన ఆశా కార్యకర్తలు



దమ్మపేట, సెప్టెంబర్ 11 (ప్రభాతవార్త): తమ న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్‌లో హెల్త్ అండ్ ఫ్యామిలి వెల్ఫేర్ కమీషనర్ ఆఫీస్ ఎదుట తలపెట్టిన ధర్నాకు మండలంలోని ఆశా కార్యకర్తలు పలువురు తరలివెళ్ళారు. దమ్మపేట, పట్వారిగూడెం పిహెచ్‌సిల పరిధిలోని 30 మంది సోమవారం వెళ్ళడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరోనా కష్ట కాలంలో ప్రాణాలకు తెగించి ప్రజలకు సేవలు అందించిన తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, ఫిక్స్‌డ్ వేతనం కల్పించాలని, జాబ్ కార్డులు ఇవ్వాలని, పింఛన్, టిఎ డిఎ సౌకర్యాలు కల్పించాలని కోరారు. హైదరాబాద్ వెళ్ళిన వారిలో మడకం శారద, మంగ, రాధ, సుశీల, పద్మ, శ్యామల, లక్ష్మీ, అంజలి పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



దమ్మపేట, సెప్టెంబర్ 11 (ప్రభాతవార్త): ప్రభుత్వ పథకాలను, అవకాశాలను ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు పేర్కొన్నారు. సోమవారం దమ్మపేటలో ఆదర్శ మండల మహిళ సమాఖ్య కార్యాలయంలో ఏర్పాటు చేసిన కస్టమ్ హైరింగ్ సెంటర్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ యంత్ర పరికరాలు రోజువారి తక్కువ అద్దెతో ఇక్కడ లభిస్తాయని ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సోయం ప్రసాద్, వైస్ ఎంపిపి దారా మల్లికార్జునరావు, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు రావు జోగేశ్వరరావు, ఎంపిటిసి దేవరపల్లి అజయ్ కుమార్, ఐకెపి ఎపిఎం, సిసిలు తదితరులు పాల్గొన్నారు.

## శివాలయంలో అన్నదానం



అన్నపురెడ్డిపల్లి, సెప్టెంబరు 11, ప్రభాతవార్త: మండల కేంద్రంలోని శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లిఖార్జున స్వామివారి దేవాలయంలో సోమవారాన్నిపురస్కరించుకుని అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయంలో ఉదయం నుండి స్వామివారికి అభిషేకాలు, అర్చనలు, ధూపసేవ, నాగహారతి కార్యక్రమాలను నిర్వహించారు. తహశీల్దార్ జగదీశ్వరప్రసాద్ దంపతులుకుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ సిబ్బందిమాట్లాడుతూ ప్రతి సోమవారం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటుచేసే న్నదాన కార్యక్రమానికి అన్నదాతలుగా పాల్గొనదలచిన భక్తులు 9959108107 నెంబరులో సంప్రదించాలని కోరారు.

## మాజీ మంత్రి తుమ్మలను కలిసిన కాంగ్రెస్ శ్రేణులు పార్టీలోకి ఆహ్వానించిన పోందెం వీరయ్య



దమ్మపేట, సెప్టెంబర్ 11 (ప్రభాతవార్త): మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును డిసిసి అధ్యక్షులు పోదెం వీరయ్య కాంగ్రెస్ శ్రేణులతో కలిసి సోమవారం కలుసుకున్నారు. మండలంలోని గండుగులపల్లిలో తుమ్మల నివాసానికి వెళ్ళి శాలువాతో సత్కరించి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తాటి వెంకటేశ్వర్లు, సున్నం నాగమణి, తోట దేవి ప్రసన్న, పొదిలి జ్యోతి, ఎండి ఖాన్, రాంబాబు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## అటవీ అమర వీరుల సంస్మరణ దినం



దమ్మపేట, సెప్టెంబర్ 11 (ప్రభాతవార్త): మండల కేంద్రం దమ్మపేట అటవీరేంజ్ ఆధ్వర్యంలో సోమవారం అటవీ అమర వీరుల సంస్మరణ దినంను నిర్వహించారు. ఈ సందర్భంగా అటవీశాఖ రేంజర్ ఎ కరుణాకర చారి ఆధ్వర్యంలో దమ్మపేట నుండి మందలపల్లి వరకూ బైక్ ర్యాలీ నిర్వహించారు. విధి నిర్వహణలో అశువులు బాసిన అటవీ అధికారులను స్మరించుకున్నారు. ఈకార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ పి రాధాకృష్ణ, సెక్షన్ ఆఫీసర్‌లు డి సత్యం, కె సతీష్, ఎం మదనయ్య, ఎన్‌వి మారేష్, అటవీ శాఖ సిబ్బంది, బేస్ క్యాంప్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యానికి పొంచి ఉన్న ప్రమాదం:పుల్లయ్య

అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 11 (ప్రభాతవార్త): ఎందరో దేశభక్తులు, విప్లవ వీరుల త్యాగ ఫలంగా లభించిన ప్రజాస్వామ్యానికి నేటి పాలకుల తీరుతో ప్రమాదం పొంచి ఉందని సిపిఎం జిల్లా నాయకులు కె పుల్లయ్య పేర్కొన్నారు. సోమవారం మండలంలోని నందిపాడు గ్రామంలో జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ వార్షికోత్స వ సభలో ఆయన మాట్లాడారు. స్వాతంత్ర్య సమరంతో గాని, రాజ్యాంగ ప్రాథమిక సూత్రాలతో గాని తెలియని ఆర్ఎస్ఎస్ భావజాలంతో పాలన చేస్తున్న నేటి పాలకులు ప్రజానీకం పట్ల అత్యంత నిరంకుశంగా వ్యవహరించడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో బి చిరంజీవి, సర్పంచ్ ఊకే వీరాస్వామి, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.




## వడ్డెరలను ఎస్టీ జాబితాలో కలపాలి



అన్నపురెడ్డిపల్లి, సెప్టెంబరు 11, ప్రభాతవార్త: రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వడ్డెరలందరినీ ఎస్టీ జాబితాలో కలపాలని వడ్డెర సంఘం ఉమ్మడి జిల్లాల అధ్యక్షులుతురక లక్ష్మయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో తమ సమస్యలను పరిష్కరించాలంటూర్యాలీ నిర్వహించి శివాలయ ప్రాంగణంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూవడ్డెరలు అన్ని రంగాలలో వెనుకబడి ఉన్నారని, ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే సంఘాలను బలోపేతం చేసిసమస్యలకోసం పోరాడాలన్నారు. ముఖ్యంగా వడ్డెరలను ఎస్టీ జాబితాలో కలిపే పార్టీలకు అండగా ఉండాలన్నారు. అనంతరం మండల కమిటీని ఏర్పాటు చేసి అధ్యక్షునిగా చల్లా వెంకటరావు, ఉపాధ్యక్షునిగా బత్తుల జమలయ్య, ప్రధాన కార్యదర్శిగా వెంకటేశ్వరరావు, మండల ఇన్‌చార్జ్‌గా బత్తుల వెంకటరావు, యూత్ కమిటీ అధ్యక్షునిగా బత్తుల విజయరామ్ లతో పాటు సభ్యులను ప్రకటించి నియమించారు. కమిటీ సభ్యులు అందుబాటులో ఉంటూ సంఘబలోపేతానికి కృషిచేయాలని, ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలను పారదర్శంగా సభ్యులకు అందే విదంగాచూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి జిల్లా ఉపాధ్యక్షులు యాదగిరి, మహిళాసంఘ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గురుకులాలలో వైద్యశిబిరం




అన్నపురెడ్డిపల్లి, సెప్టెంబరు 11, ప్రభాతవార్త: మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, కస్తూర్బాగాంధీ బాలికల గురుకుల పాఠశాలల్లో యర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో సోమవారం వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారిణి ప్రియాంక విద్యార్థినిలకు పరిసరాల పరిశుభ్రతతో పాటు, వ్యక్తిగత శుభ్రతపైఅవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థినిలను పరీక్షించి దగ్గు, జలుబు, జ్వరాలు ఉన్న వారి రక్తపూతలనుసేకరించి, అవసరమైన వారికి మందులు అందజేశారు. సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న దృష్ట్యా ఆరోగ్య విద్యపట్ల అవగాహన కలిగి ఉండాలని, వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, విద్యార్థులకు వేడివేడి ఆహార పదార్థాలుఇవ్వాలని, బయటి ఆహారాలను అనుమతించవద్దని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ వైద్య శిబిరంలో సిబ్బందినాగేశ్వరరావు, కోటేశ్వరరావు, నాగజ్యోతి, పల్లెదవాఖానా వైద్యురాలు సోనియా, ఆశాలు పాల్గొన్నారు.



## ఎంపీ వద్దిరాజుకు ఘన స్వాగతం

కారేపల్లి, సెప్టెంబర్ 11, (ప్రభాతవార్త) : రాజ్యసభ సభ్యుడు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వద్దిరాజు రవిచంద్రకు మండల బీఆర్ఎస్ నాయకుల సోమవారం ఘన స్వాగతం పలికారు. మండల పరిధిలోని కారేపల్లి క్రాస్ రోడ్స్ సెంటర్‌కు చేరుకున్న రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్రకు కారేపల్లి సంత శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయ చైర్మన్ అడ్డగోడ ఐలయ్య పుష్పగుచ్ఛాన్ని అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.... రాష్ట్రంలో మళ్ళీ బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఖమ్మం జిల్లాలో 10కి 10సీట్లు బీఆర్ఎస్ గెలుచుకోబోతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆదేర్ల



రాములు, షేక్ మునీర్ పటేల్, గుగులోత్ నారాయణ, నారాయణ తదితరులు పాల్గొన్నారు.




## క్రీడల్లో మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ



కారేపల్లి, సెప్టెంబర్ 11 (ప్రభాతవార్త) : ఖేలో ఇండియా ఉమెన్స్ లీగ్ వెయిట్ లిఫ్టింగ్ యూత్ జూనియర్, సీనియర్ విభాగాల్లో కారేపల్లి మోడల్ స్కూల్ విద్యార్థులు 17పతకాలు సాధించారు. ఖమ్మంలో ఆదివారం జరిగిన వివిధ విభాగాలలో మోడల్ స్కూల్‌ఉ చెందిన సీనియర్, జూనియర్ 2విభాగాల్లో సాత్వికతో పాటు 7వ తరగతికి చెందిన నిక్షిత బంగారు పతకాలు సాధించారు. అదే విధంగా ఇంటర్ సెకండ్ ఇయర్ సీఈసీకి చెందిన ప్రత్యూష సీనియర్, జూనియర్ విభాగంలో 2రజిత పతకాలు, సెకండ్ ఇయర్ బైపీసీ కావ్య జూనియర్ విభాగాల్లో 2రజిత మొదటి సంవత్సరం సీఈసీ చదువుతున్న దివ్య సిల్వర్ మెడల్ సాధించారు. కాంస్య పతకాలు సాధించారు. వెయిట్ లిఫ్టింగ్‌లో ఆదర్శ పాఠశాల విద్యార్థులు అత్యంత ప్రతిభతో మెడల్స్ సాధించడం పట్ల ప్రిన్సిపల్ అక్ తర్ జమాన్ ఉపాధ్యాయ అధ్యాపక సిబ్బంది అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని సూచించారు.

# జనసంద్రంగా మారిన సిరిపురం

-అడుగడుగున మదన్‌లాల్‌కు స్వాగతం పలికి నుదిటితిలకం దిద్దిన మహిళలు-గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మదన్‌లాల్

## పలువురు బిఆర్ఎస్ పార్టీలో చేరిక

వైరా, సెప్టెంబర్11,(ప్రభాతవార్త): వైరా నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ సోమవారం వైరా మండలం సిరిపురం(కె) గ్రామాల్లో పర్యటించారు. సిరిపురం గ్రామానికి వచ్చిన బానోతు మదన్‌లాల్‌కు గ్రామ సమీపంలో పెద్ద ఎత్తున బిఆర్ఎస్ శ్రేణులు, ప్రజాప్రతినిధులు ఘనస్వాగతం పలికి పూలవర్షం కురిపించారు. అనంతరం గ్రామంలోని ఆలయంలో మదన్‌లాల్ ప్రత్యేక పూజలు



నిర్వహించారు. సిరిపురం గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు కొబ్బరికాయలు కొట్టి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం గ్రామంలో జరిగిన ఇంటింటా ప్రచార కార్యక్రమంలో బానోతు మదన్‌లాల్‌కు మహిళలు పెద్ద ఎత్తున స్వాగతం



పలుకుతూ హారతులు ఇచ్చి నుదిటితిలకం దిద్దారు. ఇంటింటా ప్రచారంలో భాగంగా బానోతు మదన్‌లాల్ కెసిఆర్ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఆప్యాయతగా మందలిసూనత అభివృద్ధి సంక్షేమం కెసిఆర్‌తోనే సాధ్యమంటూ తెలిపారు. అనంతరం స్థానిక సెంటర్‌లో పలు పార్టీలకు చెందిన పలు కుటుంబాలు బానోతు మదన్‌లాల్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. మదన్‌లాల్ వారికి కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం బానోతు మదన్‌లాల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధికి నేనున్నానని భరోసా ఇచ్చి అభివృద్ధిని అడుగడుగున అన్ని గ్రామాలకు అందించిన నాయకుడు ముఖ్యమంత్రి కెసిఆర్ అన్నారు. దళితబంధు పథకంతో వెలుగులు నింపారని, నిరంతరం ఉచితంగా 24 గంటల కరెంటు అందిస్తూ వ్యవసాయ రంగానికి పెద్ద పీఠ వేస్తూ వ్యవసాయ రంగం ఒక పండుగని చూపించిన నాయకుడు ముఖ్యమంత్రి కెసిఆర్ అన్నారు. కళ్యాణలక్ష్మి పథకాలతో ఆడపిల్లల పెళ్లికి అండగా ఉన్నారని, ప్రతి సంక్షేమం ప్రతి ఇంటికి చేరడమే ముఖ్యమంత్రి కెసిఆర్ ధ్యేయం అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మళ్లీ రాష్ట్ర ప్రజలు ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా కెసిఆర్ కావాలని కోరుకుంటున్నారని, మీ వల్లని దీవెనలు ముఖ్యమంత్రి కెసిఆర్‌కి ఉండాలని కారు గుర్తుకు ఓటు వేసి నన్ను గెలిపించాలని మదన్‌లాల్ కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు, మద్దెల రవి, మోరంపూడి బాబురావు, కట్టా కృష్ణార్జున్‌రావు, కొమ్మినేని శ్రీనివాసరావు,



మాదినేని ప్రసాద్, వనమా విశ్వేశ్వరరావు, కొత్త వెంకటేశ్వరరావు, మోరంపూడి ప్రసాద్, పెరుమాళ్ళ క్రిష్ణమూరినత, గుంటుపల్లి ముఖేష్, సాదం రామారావు, దొంతెబోయిన వెంకటేశ్వర్లు, మేడూరి రామారావు, శెట్టిపల్లి శ్రీనివాస్‌రావు, అయినాల కనకరత్నం, అయోధ్య, వాకదాని వీరభద్రం, దేవరాజు, పెరుగు ప్రసాద్, ముత్తమాల విజయరాజు, తడికమళ్ళ నాగేశ్వరరావు, నారపోగు కిరణ్, గోరింట్ల చందు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని వినతి



కారేపల్లి, సెప్టెంబర్ 11, (ప్రభాతవార్త) : ప్రజా సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం గిరిజన సంఘం నేత వీరభద్రం నాయక్, మండల కార్యదర్శి నరేంద్రలు మండల తహశీల్దార్ సురేష్ కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి గృహాలక్ష్మీ పథకాన్ని వర్తింప చేయడంతో పాటు రేషన్ కార్డులను జారీ చేయాలన్నారు. నిత్యావసరాల ధరలు తగ్గించాలని పోడు సాగు దారులు అందరికి పట్టాల పంపిణీ జరగాలని డిమాండ్ చేశారు. అదే విధంగా ఎన్నికల ప్రకటన వెలువడే లోపు టీసీ దళితబంధు లబ్దిదారులకు ప్రభుత్వం యూనిట్లు మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వజ్జా రామారావు, ఆశా వర్కర్లు మండల అధ్యక్ష కార్యదర్శులు కమల, కళ్యాణి పాల్గొన్నారు.

# 38 మంది బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేత

నేలకొండపల్లి, సెప్టెంబర్ 11 (ప్రభాతవార్త): ఇటీవల నేలకొండపల్లి మండలంలోని వివిధ గ్రామాలలో పలు కారణాలతో మృతి చెందిన 38 మృతులకు సంభందించిన బాధిత కుటంబాలను సోమవారం పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి కుమార్తె కందాళ దీపిక పరామర్శించి, నగదు ఆర్థిక సహాయంను అందచేసారు. మూటాపురం, రాజేశ్వరపురం, చెన్నారం, బోదులబండ, నేలకొండపల్లి, కొత్తకొత్తూరు, గువ్వలగూడెం, ఆచార్లగూడెం, ఆరెగూడెం, కోనాయిగూడెం, అమ్మగూడెం, శంకరగిరితండా గ్రామాలలో మృతి చెందిన 38 మంది మృతులకు గాను ఒక్కో బాధిత కుటుంబానికి రూ.10వేలు చొప్పున ఆర్థిక సహాయంను ఆమె అందచేసారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, నేలకొండపల్లి ఎంపిపి వజ్జ రమ్య, ఏఎంసి చైర్మన్ నంబూరి శాంత, పైనంపల్లి, నేలకొండపల్లి పిఏసిఎస్‌ల అధ్యక్షులు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, కోటి సైదారెడ్డి, మండల రైతుబంధు కన్వీనర్ శాఖమూరి సతీష్,



మండల బిఆర్ఎస్ కార్యదర్శి వెన్నబోయిన శ్రీను, మండల పరిషత్ కోఆప్షన్ మెంబర్ ఎండి వాజిద్, ఆచార్లగూడెం సర్పంచ్ రేగూరి శ్రావణ్‌కుమార్, అమ్మగూడెం సర్పంచ్ గండు సతీష్, పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు వంగవీటి నాగేశ్వరరావు, కార్యదర్శి గొలుసు రవి, మండల బిఆర్ఎస్ నాయకులు వజ్జ శ్రీనివాసరావు, మరికంటి రేణుబాబు, నంబూరి సత్యనారాయణ, కుందా శ్రీనివాసరావు, పిన్నబోయిన కోటేశ్వరరావు, కోటి శ్రీనివాసరావు, గార్లపాటి నర్సింహారావు, కొండా కనకప్రసాదు, నల్లాని మల్లిఖార్జునరావు, మారగాని పద్మారావు, బెల్లం పుల్లయ్య,పగిడికత్తుల రాంబాబు, కోదాటి శ్రీనివాసరావు, చాగంటి మధుసూదనరావు, మాదాసు ఆదాం తదితరులు పాల్గొన్నారు.

## పంట పొలాల పరిశీలన

ఆలేరు, ~ (ప్రభాతవార్త): మండల కేంద్రంలో కొలనుపాక గ్రామంలో క్షేత్ర సందర్శనలో భాగంగా రైతుల పొలాలను మండల వ్యవసాయాధికారి పద్మజ సోమవారం రోజున పరిశీలించారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పంట పొలాలకు ఎరువులు ఇప్పుడు వేయకుండా వర్షాలు తగ్గిన తర్వాత వేసుకోవాలని లేదంటే ఆ వరదలో వేసిన ఎరువులు కొట్టుకొని పోయి వృధా అయ్యే అవకాశం ఉందని తెలిపారు.

## ఆశాల ముందస్తు అరెస్టులు

కారేపల్లి, సెప్టెంబర్ 11 (ప్రభాతవార్త) : ఆశా కార్యకర్తలు తమ డిమాండ్ల సాధన సోమవారం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్ హైదరాబాద్ కార్యాలయం వద్ద మహాధర్నాకు వెడుతున్న ఆశా ముఖ్య కార్యకర్తలను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. అనంతరం వదిలిపెట్టారు. తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని వారు



శాంతి పూర్వకంగా నిరసన తెలుపుతుంటే వారిని అరెస్టు చేయడం మంచి పద్ధతి కాదని సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సీఐటీయు) మండల కార్యదర్శి కే నరేంద్ర తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు వాంకుడోత్ కమల, భూక్యా సుజాత, భూక్యా దేవి, లావుడ్యా గమలి, వాంకుడోత్ కృష్ణమ్మ, సరోజ, ఈశ్వరి, కుంజ పద్మ, జర్పుల మంగ, జంగ కళ్యాణి, కరుణ, కుమారి, సరస్వతి, భూకోట్ కానిస్టేబుల్ శంకర్, సీతారాములు, సీపీఎం పార్టీ నరేంద్ర, కొండబోయిన నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# చిన్న కోరుకొండిలో బ్యాంక్ ఖాతాదారుల కష్టాలు





కల్లూరు, సెప్టెంబర్ 11, (ప్రభాతవార్త) కల్లూరు మండల పరిధిలోని చిన్నకోరుకొండి గ్రామంలో ఉన్న ఎస్‌బిఐ బ్యాంక్ పరిధిలో ఉన్న వినియోగదారులు సంవత్సరం నుంచి లావాదేవీలు, తీసివేతలు, బ్యాంక్ ఖాతాలు ప్రారంభించుట, విశాలమైన గదులు లేకపోవుట, ఏటిఎం లేకపోవడం వలన ఖాతాదారులు గత 12 నెలలుగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బ్యాక్ పార్ట్ సర్క్యూట్‌తో దగ్ధమైన నాటి నుండి నేటి వరకు బ్యాంక్ అధికారులు సౌకర్యాలు కల్పించడంలో తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నట్లు వినియోగదారులు చెబుతున్నారు. చాలీచాలని సిబ్బందితో గ్రామీణ ప్రాంతంలో తూ తూ మంత్రంగా సేవలందిస్తున్నారు. వ్యవసాయ సీజన్, వ్యాపారాలకు గ్రామీణ ప్రాంతంలో అనుకూలంగా ఉన్న ఈ ప్రాంతంలో ఉన్న తాళ్ళూరు వెంకటాపురం, మర్లపాడు, తెలగవరం, పోచవరం, చిన్నకోరుకొండి, దారుకాబంజర్, కిష్టారం తదితర గ్రామాల వారు సుమారుగా ప్రతి రోజు 2 వేల మంది ఖాతాదారులతో రూ. 20 లక్షల మేరా లావాదేవీలు నడుస్తుంటాయి. నాటి నుంచి నేటి వరకు అధికారుల నుంచి స్పందన లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు ఖాతాదారులు పేర్కొంటున్నారు. ఇరుకు గదులు, ఉక్కపోత, ఏటిఎం నిర్వహణ గదిలో లావాదేవీలు నిర్వహిస్తుండటం వలన ఖాతాదారులు కష్టాలు పడుతున్నారు. కల్లూరు మండలం సరిహద్దు గ్రామం, రాష్ట్ర సరిహద్దు కూడా కావడంతో వినియోగదారులు అవసరాల కోసం నిత్యం బ్యాంక్‌లో నగదు కోసం, నిత్యావసరాల కోసం వస్తూ ఉంటారు. ఈ సమయంలో బ్యాంక్‌కు పోవాలన్నా కష్టంగా మారింది. సేవలు అంతంత మాత్రంగా ఉన్నవి. వేరే బ్యాంక్‌కు ఖాతాలు మార్చేందుకు సిద్ధంగా ఉన్నామని ఖాతాదారులు పేర్కొంటున్నారు. బ్యాంక్ ఉన్నతాధికారులు ఖాతాదారుల కష్టాలను గమనించి, పరిశీలించి సమస్యలను పరిష్కరించాలని ఎస్‌బిఐ చిన్నకోరుకొండి శాఖ వినియోగదారులు సంబంధిత అధికారులను కోరుతున్నారు.

# సత్తుపల్లిలో నకిలీ విత్తనాల కలకలం

### - రైతులను నట్టేట ముంచిన వరుణి కంపెనీ వరి విత్తనం -అప్రమత్తమైన ఎమ్మెల్యే సండ్ర





సత్తుపల్లి, సెప్టెంబర్ 11, (ప్రభాతవార్త): దేశానికి రైతే వెన్నుముక. రైతు లేనిదే రాజ్యం లేదు. అలాంటి రైతుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని నకిలీ విత్తనాలను అంటగట్టి మోసం చేసే కంపెనీపై కానీ, వ్యాపారస్తులపై కానీ కఠిన చర్యలు తీసుకుంటామని ఓ పక్క ప్రభుత్వం హెచ్చరికలు జారీ చేస్తున్నప్పటికీ లెక్క చయకుండా నకిలీ దందా కొనసాగుతూనే ఉంది. తాజాగా సత్తుపల్లిలోని టిఎస్. ఆగ్రోస్ దుకాణంలో వరుణి కంపెనీకి చెందిన 1061 వరి వంగడాన్ని అధిక దిగుబడులు ఇస్తాయని రైతులకు మాయ మాటలు చెప్పి అంట గట్టారు. ఇట్టి విత్తనం కాలపరిమితి 5 నెలలకు పంట చేతికి రావాల్సి ఉండగా, 90 రోజులకే 50 శాతం వరి కంకులు రావడంతో రైతులు లబో దిబోమంటున్నారు. వాస్తవంగా ఈ పంట 120 రోజులకు ఈనాల్సి ఉండగా, ఒక నెల ముందుగానే ఈని ఇది కూడా 50 శాతం మాత్రమే ఈని మిగతాది వట్టిగానే ఉండటంతో రైతులకు ఎకరాకు 40 బస్తాలు దిగుబడి వస్తుందని చెప్పి తీరా ఇది 20 బస్తాలు కూడా దిగుబడి వస్తుందో రాదో నని రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వరుణి కంపెనీ 1061 వరి వంగడం 30 కేజీల బ్యాగ్ 1180 చొప్పున అధిక ధర చెల్లించి 17 బస్తాలను 34 ఎకరాలలో ఈ పంట సాగు చేశామని తీరా ఇది సగం ఈని, సగం ఈనక పోవడంతో ఈ నకిలీ విత్తనాలను మాకు అంటగట్టి మోసం చేశారని సత్తుపల్లి, కొత్తూరు గ్రామాలకు చెందిన రైతులు ఎం. సోమిరెడ్డి, వి. సుధాకర్‌రెడ్డి, యర్రుల శ్రీనివాసరెడ్డి, కర్నాటి వెంకట నారాయణరెడ్డిలు సోమవారం ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్యకు ఫిర్యాదు చేశారు. ఒక్కొక్క ఎకరాకు దుక్కికి మరియు నాటు వేయడానికి రూ. 20 వేలు ఖర్చయ్యిందని, ఒక్కొక్క ఎకరాన్ని రూ. 15 వేల చొప్పున భూమిని కౌలుకు తీసుకొని ఎకరాకు మొత్తం రూ. 35 వేలు పెట్టుబడి సాగు చేశామని తీరా ఈ పంట 65 రోజులకే సగం పంట ముందుగానే ఈనడంతో ఈ విత్తనాలు కల్తీ కావడం వల్లే ఇలా జరిగిందని రైతులు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యకు వివరించారు. వరుణి కంపెనీ 1061 రకం విత్తనం

సత్తుపల్లిలోని టీఎస్. ఆగ్రోస్ దుకాణానికి (కొక్కొక్క ప్యాకెట్ 30 కేజీలు) చొప్పున 165 ప్యాకెట్లు అంటగట్టారు. ఇవి వరుణి కంపెనీ నుండి ఆగ్రోస్ డీలర్‌కు అంటగట్టారు. ఈ డీలర్ సత్తుపల్లిలోని 17 బస్తాలు, మిగిలిన బస్తాలు గంగారం, మర్లపాడు గ్రామాల్లోని దుకాణాలకు పంపిణీ చేశారు. రైతులకు జరిగిన నష్టాన్ని సంబంధిత వరుణి కంపెనీ ఎండికి మరియు స్థానిక ఆగ్రో డీలర్ దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య దృష్టికి తీసుకెళ్లి మాకు జరిగిన నష్టానికి న్యాయం చేయాలని బాధిత రైతులు వేడుకుంటున్నారు. ఇదే 1061 వరి వంగడం వేరే కంపెనీ నుండి తీసుకొని సాగుచేసిన పంట ఇంత వరకు ఆ పంట కంకి రాలేదని, ఆ పంటను కూడా రైతులు ప్రభాత వార్త దృష్టికి సోమవారం తీసుకొచ్చారు. ఈ విత్తనాలు గతంలో మేము ఎన్నో సార్లు సాగు చేస్తూ వచ్చామని, ఎప్పుడు కూడా ఇలాంటి పంట నష్టం జరగలేదని, ఈసారి వరుణి కంపెనీ ద్వారా తీసుకున్న ఈ వి త్తనం ద్వారా ఈ తేడా కనిపించిందని, ఈ విత్తనాలు కచ్చితంగా నకిలీవే అని మా పంటలను ఉన్నతాధికారులు పరిశీలించి మాకు జరిగిన నష్టానికి న్యాయం చేయాలని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యను పైన తెలిపిన గ్రామాల రైతులు వేడుకున్నారు . రైతులకు జరిగిన నష్టం గురించి ఎమ్మెల్యే సండ్ర వ్యవసాయశాఖ కమిషనర్ రఘునందనరావుకు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చి అప్రమత్తం చేశారు.

## తుమ్మలను కలిసిన పొంగులేటి అనుచరులు

దమ్మపేటరూరల్,సెప్టెంబర్ 11 (ప్రభాతవార్త) :



మాజీ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావుని గండుగులపల్లి తన నివాసంలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి అనుచరులు రావు గంగాధరరావు సమక్షంలో సోమవారం మర్యాధ పూర్వకంగా కలిశారు. త్వరలోనే కాంగ్రెస్ పార్టీలోకి చేరుతున్నారన్న వార్తలు వ్యాపిస్తుండటంతో తమ అభిమానాన్ని తుమ్మలతో పంచుకున్నారు. తుమ్మలను గంగాధర రావు శాలువాతో సత్కరించారు.కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కార్యకర్తలు,నాయకులు చిన్నశెట్టి యుగంధర్, చక్రాల మల్లేశ్వరరావు, ఉన్నారు. కాగా మల్కారం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు శ్రీరాముల ప్రసాద్, ఆళ్ళ వెంకటేశ్వరరావు , తదితరులు ఉన్నారు.

## ప్రశంసాపత్రం అందుకున్న కాపా సుధాకర్



తల్లాడ, సెప్టెంబర్ 11, (ప్రభాతవార్త) తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ జిల్లా, బ్లాక్, మండల అధ్యక్షులకు జరిగిన శిక్షణ శిబిరంలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ పాల్గొని శిక్షణ విజయవంతంగా ముగించుకున్న సందర్భంగా సోమవారం ఖమ్మంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు దుర్గా ప్రసాద్ ప్రశంసాపత్రం అందచేశారు. సుధాకర్‌కు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు దగ్గుల నాగిరెడ్డి, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కటికి కిరణ్, జమాల్, గుండ్ల వెంకటేశ్వర్లు, ఎర్రి కృష్ణారావు, చిత్తలూరి రమేష్, కాపా మహేష్ తదితరులు కృతజ్ఞతలు తెలిపారు.

# సత్తుపల్లి వార్త



## కొండూరు సుధాకర్ పరామర్శలు



కల్లూరు, సెప్టెంబర్ 11, (ప్రభాతవార్త) మండల పరిధిలోని గోపాలకుంట గ్రామానికి చెందిన షేక్ సుల్తాన్ భార్య షేక్ ఖాసింబీ బ్రెయిన్ స్ట్రోక్‌తో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు కొండూరు సుధాకర్ సోమవారం పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాటేపల్లి కిరణ్‌కుమార్, మాజీ వార్డు మెంబర్ మైబు, మాజీ వార్డు మెంబర్ బాలసాని లక్ష్మణరావు, మాజీ వార్డు మెంబర్ లక్ష్మణ్, లక్ష్మణ్ నాయక్, మద్దబోయిన నాగరాజు, శివ, నరేష్, కృష్ణ, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ సమ్మెతో స్థంభించిన సేవలు



కల్లూరు, సెప్టెంబర్ 11, (ప్రభాతవార్త) కల్లూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని తల్లాడ, కల్లూరు, పెనుబల్లి మండలాలకు చెందిన అంగన్‌వాడీ టీచర్లు, ఆయాల సమస్యలు పరిష్కారం కోసం సోమవారం జాతీయ రహదారిపై ప్రదర్శన నిర్వహించి, ఎంపిడిఓ కార్యాలయం ఎదురుగా దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు ప్రేమాబాయి, జ్యోతి, ప్రభావతి, వాణిశ్రీ, ఏఐటియూసి, సిఐటియు నాయకులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ ఇళ్ళు మంజూరు చేయాలి



పెనుబల్లి, సెప్టెంబర్ 11, (ప్రభాతవార్త) రాజకీయ జోక్యం లేకుండా గ్రామ సభల ద్వారా గృహలక్ష్మి పథకం లబ్ధిదారుల ఎంపిక చేయాలని సిపిఐ (ఎంఎల్) ప్రజాపంథా జిల్లా నాయకులు బీరెల్లి లాజర్ కోరారు. అర్హులైన దరఖాస్తుదారులందరికీ ఇండ్లు మంజూరు చేయాలని పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం పెనుబల్లి మండల తహశీల్దార్, ఎంపిడిఓలకు వినతిపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు వి. వెంకటేశ్వరరావు, యం. వెంకట నర్సయ్య, పి. మల్లేశ్ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

పెనుబల్లి, సెప్టెంబర్ 11, (ప్రభాతవార్త)



పెనుబల్లి గ్రామానికి చెందిన కణతాల శ్రీను, మాధవిల కుమారుడు ఇటీవల డెంగ్యూతో మృతిచెందగా వారి కుటుంబాన్ని సోమవారం సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు.

# అంగన్‌వాడీ ఉద్యోగులను తక్షణమే రెగ్యూలర్ చేయాలి



కామేపల్లి, సెప్టెంబర్ 11 (ప్రభాతవార్త): ప్రభుత్వం అంగన్‌వాడీ ఉద్యోగులను తక్షణమే రెగ్యూలర్ చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కళ్యాణం వెంకటేశ్వర్లు,ఏఐటియుసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి సీతా మహాలక్ష్మీ,ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా నాయకులు భూక్యా వీరభద్రం, ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి దుగ్గి కృష్ణ డిమాండ్ చేశారు.

కొత్త లింగాల క్రాస్ రోడ్డులో అంగన్వాడీ ఉద్యోగులు సోమవారం నిరవధిక సమ్మెను ప్రారంభించారు.సమ్మె శిబిరంను వారు సందర్శించి సంపూర్ణ మద్దతు తెలిపారు.అధైర్యపడొద్దు...అండగా ఉంటామన్నారు.అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్వాడీ ఉద్యోగులకు కనీస వేతనంగా రూ.26వేలు ఇవ్వాలని, పెన్షన్, ఇఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ చెల్లించాలని డిమాండ్ చేశారు.అదే విధంగా రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ టీచర్లకు రూ.10లక్షలు, హెల్పర్లకు రూ. 5లక్షలు చెల్లించాలని, వేతనంలో సగం పెన్షన్ నిర్ణయించాలని, 60సంవత్సరాలు దాటిన అంగన్వాడీ ఉద్యోగులు వాలంటరీ రిటైర్‌మెంట్ కోరితే బెనిఫిట్స్ కల్పించాలని కోరారు. ప్రమాద భీమా సౌకర్యం రూ.5లక్షలు చెల్లించాలని, సమ్మె నోటీసులో తెలియజేసిన ఇతర డిమాండ్స్ అన్నింటిని పరిష్కరించాలని అన్నారు.తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ సీఐటీయు, ఏఐటీయూసీల ఆధ్వర్యంలో సమ్మె నిర్వహించారు.అదే విధంగా గిరిజన సంఘం మండల నాయకులు బాదావత్ శ్రీను, సిపిఎం మండల కార్యదర్శి అంబటి శ్రీనివాస్‌రెడ్డి,సిపిఐ జిల్లా నాయకురాలు ఏపూరి లతాదేవి, అంగన్వాడీ ప్రాజెక్టు సీఐటీయు అధ్యక్షురాలు దుగ్గి పాపారాణి, ఏఐటీయుసీ ప్రాజెక్టు కార్యదర్శి ఆదిలక్ష్మీ, విజయకుమారి, సీహెచ్ వెంకటలక్ష్మీ, సరిత, సుమ, స్వరూప, సత్యవతి, పద్మావతి, విజయకుమారి, సీఐటియు మండల కార్యదర్శి వెంకన్న, మరియమ్మ తదితరులు పాల్గొని ప్రసంగించారు.దీక్షలకు సంపూర్ణ మద్దతు తెలిపారు.

## అంగన్వాడీలకు జడ్పీటీసీ ఆర్థిక సాయం



కామేపల్లి, సెప్టెంబర్ 11 (ప్రభాతవార్త): కామేపల్లి జడ్పీటీసీ సభ్యులు, ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు బానోత్ వెంకటప్రవీణ్‌కుమార్ నాయక్ అంగన్వాడీల సమ్మె ఏర్పాట్లకు సోమవారం ఆర్థిక సహాయంను అందజేశారు.కొత్త లింగాల క్రాస్ రోడ్‌లో న్యాయమైన సమస్యల పరిష్కారం కోరుతూ నిర్వహిస్తున్న సమ్మెకు ఆర్థిక సాయం అందజేశారు.ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్లు, ఆయాలతో ఆయన మాట్లాడి అండగా ఉంటామని అభయమించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకులు, అంగన్‌వాడీలు, ఆయాలు,గిరిజన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆయుష్మాన్ భారత్ పై ముమ్మరంగా ప్రచారం

కామేపల్లి, సెప్టెంబర్ 11 (ప్రభాతవార్త): ఆయుష్మాన్ భారత్ ఆరోగ్యశ్రీ ఆరోగ్యానికి వరం అని బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు జాలే శ్రీను యాదవ్ అన్నారు.కామేపల్లి మండలం ముద్దులపల్లి గ్రామంలో ఆయుష్మాన్ భారత్ ఆరోగ్యశ్రీపై సోమవారం ఇంటింటా ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు అవగాహన కల్పించి చైతన్య పరిచారు.ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డులు వల్ల దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు ఉచితంగా రూ.5లక్షల కవరేజ్, 3 నుండి 15రోజుల ఫ్రీ హాస్పిటలైజేషన్ ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు,మహిళలు, రైతులు, యువజనులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ రాష్ట్రకమిటీ సభ్యుడిగా పోనుకుల

ముదిగొండ, సెప్టెంబర్ 11,(ప్రభాతవార్త): భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) రాష్ట్ర కమిటీ సభ్యునిగా పోనుకుల సుధాకర్ ఎన్నికయ్యారు. ముదిగొండ జూనియర్ కళాశాల కార్యదర్శిగా మండల అధ్యక్షులు కార్యదర్శులుగా మధిర డివిజన్ కమిటీ సభ్యుడిగా అధ్యక్షులుగా జిల్లా కమిటీ సభ్యుడిగా జిల్లా సహాయ కార్యదర్శిగా జిల్లా అధ్యక్షుడుగా స్థాయిలో పనిచేసిన నేను విద్యార్థి ఉద్యమానికి మరింత కృషి చేస్తానని విద్యారంగ సమస్యల పరిష్కారానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్య వ్యతిరేక విధానాలపై పోరాడుతున్న ఎన్నిక పట్ల అభినందనలు తెలిపిన వారు రైతు సంఘ రాష్ట్ర నాయకులు నున్నా నాగేశ్వరరావు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్, పొన్నం వెంకటేశ్వరరావు, ఎర్ర శ్రీకాంత్, బండి రమేష్ సీపీఎం, మండల కార్యదర్శి బట్టు పురుషోత్తం (పుల్లయ్య) రైతు సంఘం జిల్లా నాయకులు రాయల వెంకటేశ్వరరావు, వాసిరెడ్డి వరప్రసాద్, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు ప్రవీణ్‌రాజు, బెజవాడ సాయి, వీరేందర్, వెంకటేష్, సతీష్, వరుణ్, సాయి, సీఎంపీ నాయకులు మందరపు వెంకన్న, రాయల శ్రీనివాసరావు, (చిన్నబాబు), మర్లపాటి వెంకటేశ్వరరావు, సీఐటీయు మండల కార్యదర్శి కళ్యాణ్, ఇరుకు నాగేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి భద్రయ్య, డీవైఎఫ్ఐ జిల్లా నాయకులు చింతల రమేష్, శీలం వీరబాబు, మెట్టెల సతీష్, బట్టు రాజు, రైతుసంఘం మండల నాయకులు కోలేట్ ఉపేందర్, కందుల భాస్కరరావు, ఐద్వా మండల అధ్యక్షులు, కార్యదర్శి ప్రభావతి, మందరపు పద్మ, జిల్లా, మండల ఉపాధ్యాయులు తదితరులు అభినందనలు తెలిపారు.

## ఉచిత మెడికల్ క్యాంప్



ముదిగొండ, సెప్టెంబర్ 11, (ప్రభాతవార్త): ముదిగొండ మండల పరిధిలోని న్యూ లక్ష్మీపురం గ్రామంలోని పంచాయితీ కార్యాలయంలో రెడ్ క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ఉచిత మెడికల్ క్యాంప్ విజయవంతం చేశారు. రెడ్ క్రాస్ సంస్థ మండల అధ్యక్షులు రాయల వెంకటేశ్వర్లు చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ సంస్థ మండల నాయకులు వేగినాటి లక్ష్మయ్య, చెరుకూరి వెంకట్రామయ్య, బత్తుల ఆదినారాయణల ఆధ్వర్యంలో నిర్వహించిన మెడికల్ క్యాంపుకు గ్రామస్తులు, వృద్దులు, వికలాంగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం గ్రామంలోని పలువురికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా డా॥ హరినాథ్‌బాబు మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ వాకదాని కన్నయ్య మాట్లాడుతూ..... వికలాంగులకు, విశ్రాంత ఉద్యోగులకు వారి గ్రామానికి రెడ్ క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో నిపుణులైన వైద్య బృందం వచ్చి ఉచితంగా పరీక్షలు నిర్వహించి, మందులు కూడా అందజేయడం చాలా గొప్ప విషయమన్నారు. అనంతరం రెడ్ క్రాస్ సంస్థ వారు మాట్లాడుతూ..... వైద్యం అందించాల్సిన ప్రతీ చోట తమ సంస్థ ఆధ్వర్యంలో ఉచితంగా మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వాకదాని కన్నయ్య, సెక్రటరీ ఒబినబోయిన రాంబాబు, ఉప సర్పంచ్ మైసయ్య, వార్డు మెంబర్లు సయ్యద్ రఫీ, మార్తి వీరయ్య, నాయకులు ఊరుకొండ రాజు, నబీ సాహెబ్, గ్రామ ప్రజలు, పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లోని ప్రజల ఆరోగ్యం కోసం ప్రభుత్వం కృషి

పెనుబల్లి, సెప్టెంబర్ 11 (ప్రభాతవార్త): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కెసిఆర్ సారధ్యంలో గ్రామాల్లోని ప్రజల ఆరోగ్యం కోసం కృషి చేస్తుందని, అందులో భాగంగానే గ్రామాల్లో పల్లె దవాఖానాల నిర్మాణానికి నిధులు కేటాయించి ప్రజల ఆరోగ్యంపై దృష్టి పెట్టిందని జడ్పీటీసీ మామిడి అనిత అంజయ్య అన్నారు. సోమవారం మండల పరిధిలోని అనంతారం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన రూ. 20 లక్షల నిధులతో చేపట్టిన పల్లె దవాఖానా(ఆరోగ్య ఉపకేంద్రం) నిర్మాణానికి శంకుస్థాపన చేసి మాట్లాడారు. ఆంధ్రా పాలకుల హయాంలో రాష్ట్రంలో కేవలం 9 మెడికల్ కళాశాలలే ఉండగా బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత 31 జిల్లాలకు గాను 29 మెడికల్ కళాశాలలను కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకపోయినా రాష్ట్ర నిధులతో నిర్మించడం జరిగిందని తెలిపారు. అదే విధంగా ప్రతి గ్రామంలో పల్లె దవాఖానాల ఏర్పాటుకు పూనుకుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బైరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఎంపిటిసి మామిడి రేవతి పరంధాములు, డాక్టర్ స్రవంతి, హెచ్ఈవో చంద్రశేఖర్‌రాజు, ఉపసర్పంచ్ మామిడి మైసయ్య, నీలకంఠం జానకిరాములు, జినకల నాగార్జున, నాయకులు కట్ల నాగార్జున, మామిడి పరంధాములు




## గొర్రెల పథకాన్ని నగదుగా అమలు చేయాలి



నేలకొండపల్లి, సెప్టెంబర్ 11 (ప్రభాతవార్త): గొర్రెల పంపిణీ పథకంను నగదు రూపంలో అమలు చేయాలని గొర్రెల, మేకల పెంపకందారుల సంఘం (జిఎంపిఎస్) జిల్లా కార్యదర్శి తుశాకుల లింగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. డిడిలు కట్టిన వారందరికి వెంటనే గొర్రెలు పంపిణీ చేయాలని ఆయన చెప్పారు. సోమవారం నేలకొండపల్లి ఎంపిడివో కే.జమలారెడ్డికి మండల జిఎంపిఎస్ కమిటి బృందం నాయకులు వినతిపత్రం అందచేసారు. తుశాకుల లింగయ్య మాట్లాడుతూ గొర్రెల పంపిణీ పథకం కోసం డిడిలు కట్టి 14 నెలలుగా యాదవ, కురుమలు ఎదురు చూస్తున్నారని ఆయన చెప్పారు. అప్పులు తెచ్చి డిడిలు కట్టినా గొర్రెలు మాత్రం పంపిణీ జరగలేదని. కానీ అప్పులకు వడ్డీలు బాగా పెరిగిపోయి చెల్లించలేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన చెప్పారు. అయినా, ప్రభుత్వం ఏమాత్రం స్పందించడం లేదని ఆయన అన్నారు. దళితబంధు, బిసిబంధు పథకాలకు లేని వాటాధనం యాదవ, కురమలు ఎందుకు చెల్లించాలని ఆయన ప్రశ్నించారు. డిడి డబ్బులను కూడా ప్రభుత్వమే భరించి పథకాన్ని అమలు చేయాలని ఆయన చెప్పారు. 11వేల మంది డిడిలు కడితే కేవలం 520 మందికి మాత్రమే నేటి వరకు గొర్రెల పథకంను అందచేసారని ఆయన చెప్పారు. డబ్బులు వడ్డీలకు తెచ్చి అప్పుల పాలైపోయి బాధలు తట్టుకోలేక ఎవ్వరో ఒకరు గొర్రెలు అమ్ముకుంటే మొత్తం యాదవ, కురుమ జాతినే దొంగలుగా చిత్రీకరిస్తూ తప్పుడుగా ప్రచారాలు చేస్తున్నారని ఆయన ఆవేదన చెందారు. మునుగోడు ఎన్నికలలో ఇచ్చిన హమీ మేరకు గొర్రెల పథకంను నగదు బదిలీ రూపంలో అమలు చేయాలని లేని యెడల యాదవ, కురుమల ఆగ్రహానికి ప్రభుత్వం గురి కాక తప్పదని ఆయన హెచ్చరించారు. ఈ నెల 22న ఖమ్మంలో జరుగనున్న ఛలో కల్టరేట్ కార్యక్రమం లో యాదవ, కురుమలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిఎంపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు యడ్ల తిరుపతిరావు, జిల్లా డైరక్టర్ మల్లెబోయిన శ్రీనివాసరావు, సంఘం నాయకులు ఎనికె నర్సింహరావు, చిలకల భూషయ్య, వలరాజు, మార్తి కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన కందాళ

నేలకొండపల్లి, సెప్టెంబర్ 11 (ప్రభాతవార్త):



ఇటీవల చెరువుమాధారం గ్రామంకు చెందిన రాతికింద సాయికిరణ్, కొండ పున్నయ్యలు మృతి చెందారు. ఆయా మృతులను పురస్కరించుకుని సోమవారం పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి మృతుల కుటుంబాలను పరామర్శించి సంతాపం తెలిపారు. మృతులు సాయికిరణ్, పున్నయ్య చిత్రపటంల వద్ద ఆయన పూలు జల్లి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, నేలకొండపల్లి ఎంపిపి వజ్జ రమ్య, ఏఎంసి చైర్మన్ నంబూరి శాంత, పైనంపల్లి, నేలకొండపల్లి, రాజారామ్‌పేట పిఏసిఎస్‌ల అధ్యక్షులు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, కోటి సైదారెడ్డి, పగిడిపత్తి శ్రీను, మండల రైతుబంధు కన్వీనర్ శాఖమూరి సతీష్, మండల బిఆర్ఎస్ కార్యదర్శి వెన్నబోయిన శ్రీను, మండల పరిషత్ కోఆప్షన్ మెంబర్ ఎండి వాజిద్, పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు వంగవీటి నాగేశ్వరరావు, కార్యదర్శి గోలుసు రవి, మండల బిఆర్ఎస్ నాయకులు వజ్జ శ్రీనివాసరావు, మరికంటి రేణుబాబు, నంబూరి సత్యనారాయణ, కుందా శ్రీనివాసరావు, కోటి శ్రీనివాసరావు, గారపాటి నర్సింహరావు, కొండా కనకప్రసాదు, పగిడికత్తుల రాంబాబు, మాదాసు ఆదాం తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

## - జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల



కొత్తగూడెం, సెప్టెంబర్ 11 – ప్రభాతవార్త:
ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిశీలించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీవోసీ సమావేశ మందిరంలో అన్ని శాఖల జిల్లా అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి సమస్యల దరఖాస్తులు స్వీకరించి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అన్నారు. వచ్చిన ప్రతీ దరఖాస్తును పరిశీలించి



సంబంధిత అధికారులు నిశిత పరిశీలన చేయాలని, ప్రతీ ధరఖాస్తు పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులను ఎండార్స్ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాం బాబు, మధుసూదన్ రాజు, డీఆర్వో రవీం ద్రనాథ్, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## మున్నేరు వరద బాధిత కుటుంబాలకు చెక్కులను అందజేసిన మంత్రి పువ్వాడ

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:



ఖమ్మం మున్నేరు వరద ముంపుకు గురైన నిర్వాసితులకు ఖమ్మంలోని దంసలాపురంలోని కందగట్ల ఫంక్షన్ హాల్ నందు బాధితులకు ఆర్థిక సాయం చెక్కులను రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అందజేశారు. బాధితులను ఆదుకునేందుకు మంత్రి పువ్వాడ విజ్ఞప్తి మేరకు రూ.కోటి వితరణ చేసిన ఎంపీ బండి పార్థసారథి రెడ్డి, మంత్రి కోడలు అపర్ణ తన తాత కంపెనీ నుండి రూ.50లక్షలు వితరణ మొత్తం రూ.1.50కోట్ల విలువైన చెక్కును రెండు రోజులపాటు అర్హులైన 1,718 మంది కుటుంబాలకు మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ విజయ్‌కుమార్, కార్పొరేటర్ మేడారపు వెంకటేశ్వర్లు, నాయకులు ఆళ్ల అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి ముంపు బాధిత పోరాటానికి మద్దతు ఇవ్వండి

### -సీపీఐ (మావోయిస్టు) చర్ల -శబరి ఏరియా కమిటీ కార్యదర్శి అరుణ

చర్ల, ప్రభాతవార్త :



చర్ల మండలంలో గోదావరి ముంపు బాధితుల న్యాయమైన పోరాటానికి ప్రజలంతా మద్దతు నివ్వండి, తమ న్యాయమైన డిమాండ్‌లను సాధించుకునే వరకు మిలిటెంట్‌గా పోరాడండి అంటూ భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) చర్ల -శబరి ఏరియా కమిటీ కార్యదర్శి అరుణ సోమవారం పత్రికలకు విడుదల చేసిన లేఖలో పేర్కొన్నారు. సామ్రాజ్యవాదుల, దళారీ దోపిడి వర్గాల, భూస్వాముల దోపిడి ప్రయోజనాల కోసం గోదావరిపై నిర్మిస్తున్న పోలవరం, దుమ్ము గూడెం వద్ద నిర్మిస్తున్న సీతమ్మసాగర్ భారీ నీటి ప్రాజె క్టుల మూలంగా వర్షకాలం వర్షాలు కురిసి ప్రాజెక్టులలో నిండిన వరద పోటుతో అనేక గ్రామాలు ముంపుకు గురై ప్రాణ, ఆస్తి, పంట, పర్యావరణం తీవ్రమైన నష్టానికి గురవుతున్నాయ, రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి చేశామని సోషల్ మీడియాలో ప్రచారాలు నిర్వహిం చుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం ఇక్కడి ప్రజలు వరదల వలన పడుతున్న ఇబ్బందులను పట్టించుకోలేదని, వేలాది పోలీసు బలగాల రక్షణలో దౌర్జన్యంగా ప్రాజెక్టుల నిర్మా ణాలు చేపటిటన ముంపు తీవ్రత పెంచ తున్నారని, పోలవరం, సీతమ్మ ప్రాజెక్టుల కారణంగా ఉత్పన్నమవుతున్న బ్యాక్ వాటర్ ఎన్నడూ లేని విధంగా గోదావరి ముంపును పెంచిందని, ఫలితంగా చర్ల మండలంలో 8 పంచాయతీల నుండి 20 గ్రామాలు గోదావరి ముంపులో మునిగిపోయాయని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఏ పాటిదో ఈ ఒక్క ఘటనే తెలియజేస్తుందని, భూమి కోసం, నివాసాల కోసం పోరాడుతున్న ప్రజలకు రాజకీయాలకు వరద బాధితులపై జరుగుతున్న దాడులకు అధికార రాజకీయ నాయకులు, ప్రజా ప్రతినిధులు బాధ్యత వహించాలని, అక్రమంగా ప్రజలపై సాగుతున్న పోలీ సు దాడులను వెంటనే నిలిపివేయాలని అన్నారు. కేసి ఆర్ ప్రభుత్వం వరద బాధితులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, దళితుల కోసం ప్రభుత్వం కేటాయించిన భూమిని తిరిగి పోలీసులకు అప్పగిం చడాన్ని వ్యతిరేకించండి .. ప్రజల భూమిని ప్రజలకు అప్పగించే వరకు పోరాడండి .. వరద బాధితులకు ప్రతి ఒక్కరికి ఇంటి స్థలాన్ని కేటాయించాలని, ఇంటి నిర్మాణానికై ఖర్చు ప్రభుత్వమే భరించాలని, వరద బాధితులారా మీ భవిష్యత్ కోసం, మీ పిల్ల భవిష్యత్తు కోసం చేస్తున్న పోరాటం న్యాయమైనదని, మీ న్యాయమైన పోరాటానికి మావోయిస్టు పార్టీ సంపూర్ణ మద్దతు తెలుపుతుందని, అదే తెగింపుతో ప్రభుత్వం దిగి వచ్చే దాకా ఇంటి స్థలాల భూమి కోసం సాధించుకునే వరకు పోరాడాలని పిలుపునిచ్చారు.

## ఆత్మగౌరవ భవనాలు అభినందనీయం

### - ముఖ్యమంత్రి ఆశీర్వాదంతో పినపాకకు పెద్దఎత్తున నిధులు
### - మణుగూరు మండలంలో రూ.2కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్ రేగా, ఎమ్మెల్సీ తాతా మధు



మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్11:
అన్నికులాలకు ఆత్మగౌరవ భవనాలు ఏర్పాటుచేసుకోవడం అభినందనీయమని, ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ఆదర్శంగా తీసుకొని పినపాక నియోజకవర్గంలో కమ్యూనిటీహాల్స్ ఏర్పాటుచేయడం జరుగుతుందని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు, ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బీఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు తాతా మధు అన్నారు. మణుగూరు మండలంలో సోమవారం వారు విస్తృతంగా పర్యటించి రూ.2కోట్ల అభివృద్ధిపనులు ఆత్మగౌరవ భవనాలకు శంకుస్థాపనలు నిర్వహించారు. తొలుత మండలంలోని గుట్టమల్లారం గ్రామంలో రూ.50లక్షల వ్యయంతో నిర్మించ నున్న ఎస్సీ కమ్యూనిటీహాలు (అంబేద్కర్ భవన్)కు, లంకమల్లారం గ్రామంలో రూ.1 కోటి వ్యయంతో నిర్మించ నున్న కమ్మసంఘం కమ్యూనిటీహాలుకు, ఉడతానేనిగుంపు గ్రామంలో రూ.50లక్షల వ్యయంతో నిర్మించ నున్న పెరికసంఘం కమ్యూనిటీహాలుకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. ప్రతి కులం ఐక్యంగా ఉండాలని, అన్నికులాలు అభివృద్ధి చెందాల నేదే రాష్ట్రప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఎక్క డాలేని విధంగా పినపాక నియోజకవర్గంలో నూతనంగా కమ్యూనిటీహాల్స్ నిర్మించు కోవడం జరుగు తుందన్నారు. తెలంగాణ రాష్ట్ర స్ఫూర్తిప్రదాత సీఎం కేసీఆర్ ఆశీస్సు లతో పినపాకకు పెద్దఎత్తున నిధులు సాధిం చుకోవడం జరిగిందన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వమే తెలంగాణకు శ్రీరామరక్ష అని రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్‌పార్టీని భారీమెజార్టీతో గెలిపించాలన్నారు. రాష్ట్రంలో సంక్షేమ ఫలాలు అందరికీ అందుతున్నా యని, ప్రజలందరూ సంతోషంగా ఉన్నారని, పనిచేసే సర్కారును ఆదరించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీవైస్‌చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, పీఆర్ డీఈ సైదులురెడ్డి, మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, ఎంపీపీ కారం విజయ కుమారి, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, మణుగూరు మండల, పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ముత్యం బాబు, అడపా అప్పారావు, బొలిశెట్టి నవీన్, కోలేటి భవానీశంకర్, ఆర్.వెంకటరెడ్డి, తాళ్లపల్లి యాదగిరిగౌడ్, కీసర శ్రీనివాసరెడ్డి, వట్టం రాంబాబు, బీఆర్ఎస్‌పార్టీ ఎస్సీ సెల్, బీసీసెల్ సంఘాల నాయకులతో పాటు ఆయా కులసంఘాల నాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## త్వరలో అందుబాటులోకి ట్రాఫిక్ ట్రైనింగ్ సెంటర్: పోలీస్ కమిషనర్

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:



విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంపొందించేందుకు నిర్మిస్తున్న ట్రాఫిక్ ట్రైనింగ్ సెంటర్ త్వరలో అందుబాటులోకి రానున్నదని పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్. వారియర్ తెలిపారు. సోమవారం పోలీస్ కమిషనర్ కార్యాలయ ఆవరణలో నిర్మిస్తున్న ట్రాఫిక్ ట్రైనింగ్ సెంటర్ నిర్మాణ పనులను పోలీస్ కమిషనర్ పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ట్రాఫిక్ సిగ్నల్స్, నిబంధనలకు సంబంధించిన చిత్రాలు, ఆట స్థలంతో పాటు ద్విచక్ర వాహనం ఎలా నడపాలో వివరించేందుకు సిమిలేటర్ కూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పాఠశాల, కళాశాల విద్యార్థులకు అవగాహన కల్పించే విధంగా సౌకర్యాలు ఉండే విధంగా నిర్మాణం చేయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా మద్యం తాగి వాహనాలు నడిపి ప్రమాదాలకు కారణమవుతున్న వారికి రోడ్డు ప్రమాదాల వీడియోలు ప్రదర్శించి అవగాహన పెంపొందించే విధంగా కౌన్సిలింగ్ సెంటర్‌ను, సెమినార్ హాల్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అన్ని రకాల సౌకర్యాలతో సాధ్యమైనంత త్వరగా నిర్మాణం పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సెంటర్ ద్వారా ప్రజలకు అవగాహనతోపాటు మెరుగైన సేవలందించి రోడ్డ ప్రమాదాలు నివారణే లక్ష్యంగా జిల్లా పోలీస్ యంత్రాంగం పనిచేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీ సారంగపాణి, సీఐ అశోక్, ట్రాఫిక్ ఏఎస్ఐ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## తుమ్మలను కలిసిన దుమ్ముగూడెం కాంగ్రెస్ నాయకులు



దుమ్ముగూడెం, ప్రభాతవార్త :
సీనియర్ రాజకీయ నాయకుడు, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును దుమ్ము గూడెం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం తుమ్మల స్వగ్రామం దండుగలపల్లి గ్రామంలో సోమవారం కలిశారు. భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య ఆధ్వర్యంలో తుమ్మలను కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించుటకు వెళ్ళిన సందర్భంలో దుమ్ముగూడెం మండల నాయకులు తుమ్మలను మర్యాదపూర్వకంగా కలిశారు. కాంగ్రెస్ పార్టీలో చేరితే దుమ్ముగూడెం మండలంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలపడుతుందని నాయకులు తుమ్మల దృష్టికి తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లంకా శ్రీనివాసరావు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సోడి చంటి, సీరపు అప్పలరెడ్డి, తోటమళ్ళ సంగీతరావు, వెంకటేశ్వరరావు, కంగాల వెంకటేశ్వర్లు, మహిళా నాయకురాలు మద్దికుమారి, డివిజన్ యువజన నాయకులు లంకా శివ, సందీప్‌రెడ్డి, సోషల్ మీడియా జిల్లా అధ్యక్షుడు కనుబుద్ది దేవా, దర్శి సాంబశివరావు తదితర నాయకులు పాల్గొన్నారు.